మహబూబ్‌నగర్



వార్త

నాగర్‌కర్నూల్ / వనపర్తి / జోగులాంబ గద్వాల / నారాయణపేట

# వన్యప్రాణుల రక్షణే ధ్యేయం..!

- అడవిలో మరణాయుధాల నిషేధం...
- అటవీ సంపద చోరీకి పాల్పడితే చర్యలు తప్పవు
- అడవులు తరిగిపోతే జీవన మనుగడకే ప్రమాదం
- రాష్ట్ర అటవీ, పర్యావరణ దేవాదాయ శాఖ మంత్రి అల్లోల ఇంద్రకరణ్‌రెడ్డి

నల్లమల్ల ప్రాంతంలో విస్తరించి ఉన్న అటవిలో వన్యప్రాణులు సంచరిస్తూ ఉంటాయని, అటవిలో దొరికే ఖనిజ సంపదను రక్షించి వన్యప్రాణుల ప్రాణాలను కాపాడేందుకు అడవిలో మరణాయుధాలను నిషేధించామని, మితి మీరి ఎవరైన మరణాయుధాలతో అడవిలోకి వెళ్లి వన్య ప్రాణుల ప్రాణాలకు హాని కలిగిస్తే చర్యలు తప్పవని రాష్ట్ర అటవీ, పర్యావరణ దేవాదాయ శాఖ మంత్రి అల్లోల ఇంద్రకరణ్‌రెడ్డి అన్నారు. శుక్రవారం మున్ననూర్‌లో వనమాలికలో నూతనంగా నిర్మించిన ఆరు కాటేజీలు, 8 సఫారీ వాహనాల ప్రారంభోత్సవానికి అటవీ, పర్యావరణ దేవాదాయ శాఖ మంత్రి అల్లోల ఇంద్రకరణ్‌రెడ్డి, ప్రభుత్వ విఫ్, అచ్చంపేట ఎమ్మెల్యే గువ్వల బాలరాజు, నాగర్‌కర్నూల్ ఎంపీ పోతుగంటి రాములు, జిల్లా జెడ్పీ చైర్మన్ శాంతకుమారి, జిల్లా కలెక్టర్ పి.ఉదయ్‌కుమార్‌లు ముఖ్య అతిథులుగా హజరై ప్రారంభించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో మంత్రి మాట్లాడుతూ ప్రస్తుత సమాజంలో మొక్కలను పెంచడంలో ప్రజలు నిర్లక్ష్యం వహిస్తున్నారని, రాష్ట్ర ప్రభుత్వం తెలంగాణలో హరితహారం కార్యక్రమాన్ని ప్రారంభించి బాధ్యతగా మొక్కలు నాటించి వృక్షాలుగా తయారు చేసి అడవులను పెంచేందుకు కృషి చేస్తుందని, అడవులు అంతరించిపోతుంటే మానవ మనుగడకు ప్రమాదమని గుర్తించిన రాష్ట్ర ప్రభుత్వం బృహత్తర కార్యక్రమాన్ని ప్రవేశ పెట్టిందని మంత్రి వివరించారు.

**అచ్చంపేట, జనవరి20, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఏర్పడిన తర్వాత కల్వాల్ రిజర్వాయర్ ఫారెస్ట్, అమ్రాబాద్ రిజర్వాయర్ ఫారెస్ట్ విశేషంగా అభివృద్ధి చేసందని ఆయన గుర్తుచేశారు. టైగర్ రిజర్వ్ ఫారెస్ట్‌లలో నివసించే ఆదివాసులు, చెంచులు, గిరిజనులను అటవీ సంరక్షణ సిబ్బంది వాచర్‌లో ఇతర ఉపాధి కల్పించడం ద్వారా అడవిలో కలప చోరీ పూర్తిగా నిలిచిపోయిందని, వన్య ప్రాణుల సంఖ్య, సంరక్షణ, చెట్ల అభివృద్ధి గణనీయంగా పెరిగిందన్నారు. అడవుల ప్రత్యేకతను కాపాడుతూనే పర్యావరణ హిత టూరిజం అందుబాటులోకి తీసుకొస్తామని ఆయన అన్నారు. బాధ్యతాయుతమైన పర్యావరణ హిత టూరిజంను ప్రోత్సహిస్తామని, అటవీ ప్రాంతాలు టైగర్ రిజర్వ సమీపంలో ఎకో టూరిజం ప్రాంతాలను అభివృద్ధి చేస్తామని ఆయన తెలిపారు.



సఫారీలను ప్రారంభిస్తున్న రాష్ట్ర అటవీ, పర్యావరణ దేవాదాయ శాఖ మంత్రి అల్లోల ఇంద్రకరణ్‌రెడ్డి

అమ్రాబాద్ టైగర్ రిజర్వ ఫారెస్ట్‌లో రూ.1.20లక్షల వ్యయంతో ప్రత్యేకంగా తయారు చేసిన 8 సఫారీ వాహనాలు, రూ. 90 లక్షల వ్యయంతో ఏర్పాటు చేసిన కాటేజీలను ప్రారంభించినట్లు మంత్రి పేర్కొన్నారు. కాటేజీలను ఆన్‌లైన్‌లో బుక్ చేసుకోవడానికి అందుబాటులో ఉంటుందని, అమ్రాబాద్ టైగర్ రిజర్వ్ ఫారెస్ట్ 71 కిలో మీటర్లు కృష్ణ నదీ పరివాహక ప్రాంతం శ్రీశైలం, ఉమామహేశ్వరం, సలేశ్వరం, మద్ది మడుగు, ఆంజనేయస్వామి దేవాలయాలు కలిగి ఉండటంతో ఏకో టూరిజానికి అపారమైన అవకాశాలు ఉన్నాయన్నారు. ప్రశాంతత కొరకు పులులు, అటవీ ప్రాంతం చూడటానికి విదేశీ పర్యాటక ప్రాంతాలకు వెళ్తారని, దానికి బదులుగా కల్వాల్, అమ్రాబాద్ టైగర్ రిజర్వ్ ప్రాంతాలు ఎంతో అభివృద్ధి చెందుతున్నాయన్నారు. అమ్రాబాద్ టైగర్ రిజర్వ్ ఫారెస్ట్‌లో ఇంతకు ముందు 12 పులలు ఉంటే ఈ యేడాది కెమెరా ట్రాకర్‌లో 26 పులులు రికార్డు అయినట్లు తెలిపారు. ఇక్కడ గడ్డి ఉండటం వల్ల శాఖహర వన్యప్రాణులు, జంతువులు బాగా అభివృద్ధి చెందాయని, మాంసహర జంతువులు సైతం అధికంగా ఉన్నాయన్నారు. వన్య ప్రాణుల సంరక్షణ కొరకు 160 ఊట చెరువులు, 99షెక్ డ్యాంలు, 1149 సాసర్ పిట్స్, 29 సొలార్



బోర్వెల్స్ ఏర్పాటు చేసినట్లు ఆయన తెలిపారు. అడవిలోకి ఎవ్వరు వెళ్లకుండ కట్టుదిట్టమైన భద్రత ఏర్పాటు చేయడమైనదని, తెలంగాణ రాష్ట్రంలో అద్భుత ప్రకృతి రమణీయమైన ప్రాంతాలు ఒక్కొక్కటి వెలుగులోకి వస్తున్నాయన్నారు. పర్యాటకులు ఒక్క రోజు పాటు అమ్రాబాద్‌లో గడిపేందుకు వీలుగా రూపొందించిన టైగర్ స్టే ఫ్యాకేజీని ఇకపై ఆన్‌లైన్‌లో బుక్ చేసుకునేలా పోర్టల్‌ను ప్రారంభించారు. అమ్రాబాద్ వచ్చే సందర్శకులకు సేవలు అందించేందుకు కొత్తగా శిక్షణ ఇచ్చిన గైడ్లు ఇకపై అందుబాటులో ఉంటారని అటవీ శాఖ ప్రకటించింది. అటవీ పర్యవేక్షణ నేరుగా చేసేందుకు కొత్తగా 10 లైవ్ నిఘా కెమెరాలు నేటి నుంచి పనిచేస్తున్నాయన్నారు. స్థానిక గిరిజన, చెంచు మహిళలకు ఉపాధి కల్పించే జ్యూట్ బ్యాగుల తయారీ, హెల్త్ క్లినిక్, ప్లాస్టిక్ రీసైక్లింగ్ సెంటర్, బయో ల్యాబ్‌ల సందర్శన, అక్కడ పనిచేసి వారి నుంచి మంత్రి వివరాలు అడిగి తెలుసుకున్నారు. అమ్రాబాద్‌తో పాటు అటవీ ప్రాంతాల్లో పర్యటించే ప్రయాణీకులు ప్రతి ఒక్కరు బాధ్యతాయుతంగా వ్యవహరించుకోవాలని మంత్రి కోరారు. అన్ని అడవులు ప్లాస్టిక్ ఫ్రీ జోన్లుగా ప్రకటించామని, వన్య ప్రాణులకు హని చేసే ప్లాస్టిక్‌ను అడవుల నుంచి దూరంగా ఉంచాలని ఆయన సూచించారు. జాతీయ సంపదలు అయిన అడవుల్లో జరిగే అగ్ని ప్రమాదాల నివారణకు ప్రతి ఒక్కరు బాధ్యతగా భావించాలన్నారు. అనంతరం ప్రభుత్వ విఫ్, అచ్చంపేట ఎమ్మెల్యే గువ్వల బాలరాజు మాట్లాడుతూ టైగర్ రిజర్వ్ ఫారెస్ట్ సంరక్షణలో స్థానికులే వాచర్లుగా నియమించుకున్నామని, వారికి ఉద్యోగ భద్రత, సరైన వేతనాలు, ఇతర సౌకర్యాలు కల్పించాలని మంత్రిని కోరారు. వాచర్ల తరుపున – మిగతా2లో..



కాటేజీలను ప్రారంభిస్తున్న రాష్ట్ర అటవీ, పర్యావరణ దేవాదాయ శాఖ మంత్రి అల్లోల ఇంద్రకరణ్‌రెడ్డి



జ్యూట్ బ్యాగులను అందజేస్తున్న రాష్ట్ర అటవీ, పర్యావరణ దేవాదాయ శాఖ మంత్రి అల్లోల ఇంద్రకరణ్‌రెడ్డి

# ప్రశ్నిస్తే గిరిజనులపై దాడులు చేస్తారా..?

**దళిత, గిరిజన సభను జయప్రదం చేయండి**
**బిఆర్ఎస్ నాయకులను ప్రశ్నించిన**
**మహబూబ్‌నగర్ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు**
**జి.మధుసూదన్‌రెడ్డి**

**మహబూబ్‌నగర్ ప్రతినిధి, జనవరి 20 ప్రభాతవార్త :** ప్రశ్నిస్తే దళిత, గిరిజనులపై దాడులు చేస్తారా అంటూ మహబూబ్‌నగర్ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు జి. మధుసూదన్‌రెడ్డి (జిఎంఆర్) ప్రభుత్వాన్ని నిలదీశారు. కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఈనెల 22న ఆదివారం నాగర్‌కర్నూల్ నియోజకవర్గం బిజినేపల్లి మండల కేంద్రంలో నిర్వహించ తలపెట్టిన దళిత, గిరిజన మహాసభను జయప్రదం చేయాలని జిల్లా కాంగ్రెస్ కార్యాలయంలో జరిగిన సన్నాహక సమావేశంలో మహబూబ్‌నగర్ జిల్లా కాంగ్రెస్ నాయకులకు, కార్యకర్తలకు పిలుపునిచ్చిన డిసిసి అధ్యక్షుడు జి. మధుసూదన్‌రెడ్డి (జిఎంఆర్), మహబూబ్‌నగర్ అసెంబ్లీ ఇంచార్జి ఉజ్మాషాకీర్, టిపిసిసి ఉపాధ్యక్షులు ఎర్రశేఖర్, తదితర కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు. అనంతరం మీడియాను ఉద్దేశించి జిఎంఆర్ మాట్లాడుతూ ఈనెల 22వతేదీన ఆదివారం మధ్యాహ్నం 3 గం.లకు నిర్వహించనున్న దళిత, గిరిజన సభకు టిపిసిసి అధ్యక్షుడు రేవంత్‌రెడ్డితో పాటు కాంగ్రెస్ రాష్ట్ర వ్యవహారాల ఇంచార్జి మాణిక్‌రావు థాక్రే, సీఎల్పీ నాయకుడు మల్లుభట్టి విక్రమార్క తదితర ముఖ్య కాంగ్రెస్ నాయకులు హాజరు కానున్నారని పేర్కొన్నారు. దళిత గిరిన ఆత్మగౌరవ దండోరా సభకు జిల్లా నుండి దళిత, గిరిజనులు, కాంగ్రెస్ శ్రేణులు పెద్ద సంఖ్యలో తరలిరావాలని కోరారు. మార్కండేయ ప్రాజెక్ట పరిశీలనకు వెళ్లిన గిరిజనుడు వాల్యానాయక్, దళిత నాయకుడు మిద్దె రాములుపై బిఆర్ఎస్ నేతలు దాడిచేసి హత్యాయత్నానికి ఒడిగట్టడం



మీడియాతో మాట్లాడుతున్న జీఎంఆర్

దారుణమన్నారు. దళిత, గిరిజన నేతలపై దాడులు చేయడమే కాక ప్రాజెక్ట సందర్శనకు వెళ్లిన నాయకులు, స్థానికులపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటి కేసులు పెట్టారని జిఎంఆర్ ఆవేదన వ్యక్తం చేశారు. బిఆర్ఎస్ నాయకులు అధికార బలంతో దౌర్జన్యం చేసి దాడులు చేయడమే కాక వాల్యానాయక్ గొంతుపై కాలుపెట్టి తొక్కుతూ హత్యాయత్నానికి పాల్పడడం రాష్ట్రంలో దుర్మార్గ పాలనకు పరాకాష్ట అని మండిపడ్డారు. తక్షణమే హత్యాయత్నానికి పాల్పడ్డ నిందితులపై చట్టరిత్యా కఠినచర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో టిపిసిసి ఉపాధ్యక్షులు ఎర్రశేఖర్, టిపిసిసి ప్రధాన కార్యదర్శి సంజీవ్ ముదిరాజ్, మహబూబ్‌నగర్ అసెంబ్లీ ఇంచార్జి ఉజ్మా షాకీర్, మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు వసంత రాఘవేంద్రరాజు, జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షుడు సాయిబాబా, జిల్లా ఎస్టీసెల్ అధ్యక్షుడు లింగంనాయక్, జిల్లా మైనార్టీ సెల్ అధ్యక్షుడు జహీర్ అక్తర్, మహబూబ్‌నగర్ అసెంబ్లీ ఐవైసి అధ్యక్షుడు జె. చంద్రశేఖర్, ఎన్ఎస్‌యుఐ జిల్లా అధ్యక్షుడు ఆవేజ్, టౌన్ కాంగ్రెస్ అధ్యక్షులు లక్ష్మణ్ యాదవ్, వివిధ మండలాల కాంగ్రెస్ అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.

## వచ్చే ఉగాది నాటికి కళాభారతి ప్రారంభోత్సవానికి సిద్ధం చేయాలి:కలెక్టర్



కళాభారతి పనులను తనిఖీ చేస్తున్న కలెక్టర్

**మహబూబ్‌నగర్ బ్యూరో, జనవరి 20 ప్రభాతవార్త :** మహబూబ్‌నగర్ పట్టణంలో చేపట్టిన పలు అభివృద్ధి కార్యక్రమాల నిర్మాణాలను వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ ఎస్. వెంకట్రావు ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. గురువారం ఆయన పట్టణంలోని మున్సిపల్ ఆవరణలో చేపట్టిన కళాభారతి పనులను తనిఖీ చేశారు. పనులను వేగవంతం చేసి ఉగాది నాటికి పూర్తి చేయాలని ఉగాదికి ప్రారంభోత్స వానికి సంసిద్ధం చేయాలని, ఉగాదికి ప్రారంభోత్స వానికి సంసిద్ధం చేయాలని అన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కళాభారతి నిర్మాణానికి ఉపయోగిస్తున్న సీట్లు, సిమెంటు, ఇతర సామాగ్రిని పరిశీలించి వాటి వివరాలను కాంట్రాక్టర్ ద్వారా అడిగి తెలుసుకున్నారు. అంతకు ముందు జిల్లా కలెక్టర్ రహనుమియా బ్రిడ్జి పనులను తనిఖీ చేశారు. బ్రిడ్జి పనులు త్వరగా పూర్తిచేస్తే పట్టణ ప్రజలకు సౌకర్యంగా ఉంటుందని అన్నారు. అందువల్ల సాధ్యమైనంత త్వరగా పనులు పూర్తి చేయాలని అందుకు అవసరమైతే ఎక్కువ సామాగ్రిని, ఎక్కువ లేబర్, మిషనరీ వినియోగించాలని జాతీయ రహదారుల సంస్థ డిప్యూటి ఇంజనీర్ రమేష్‌ను ఆదేశించారు. అనంతరం జిల్లా కలెక్టర్ ట్యాంక్ బండ్‌పై నిర్మిస్తున్న – మిగతా2లో..

## మిషన్ భగీరథ నీరు అన్ని గ్రామాలకు అందాలి

**జడ్పీ ఛైర్‌పర్సన్ స్వర్ణసుధాకర్‌రెడ్డి**



మాట్లాడుతున్న జడ్పీ ఛైర్‌పర్సన్

**మహబూబ్‌నగర్ బ్యూరో, జనవరి 20 ప్రభాతవార్త :** మిషన్ భగీరథ ద్వారా గ్రామాలకు అందిస్తున్న మంచినీరు అన్ని గ్రామాలకు అందాలని జడ్పీ ఛైర్‌పర్సన్ స్వర్ణసుధాకర్‌రెడ్డి అన్నారు. శుక్రవారం జిల్లా పరిషత్‌లో తన చాంబర్‌లో ఏర్పాటు చేసిన మూడవస్థాయి సంఘం సమీక్షలో పాల్గొని సమీక్షించారు. ఈ సందర్భంగా జడ్పీ ఛైర్‌పర్సన్ మాట్లాడుతూ వచ్చేనెల జనరల్ బాడీ వరకు సమస్య ఉన్న 13 గ్రామాలు మిగతా గ్రామాలలో మిషన్ భగీరథ త్రాగునీరు సమస్య లేకుండా చూడాలన్నారు. పిఆర్ శాఖ ద్వారా నిర్వహిస్తున్న రోడ్లు – మిగతా2లో..

# ఓటర్ల జాబితా ఫీల్డ్ వెరిఫికేషన్ 100% పూర్తి చేయాలి..

**పట్టణ ప్రాంతాలలో ఓటర్ ఆధార్ అనుసంధానం పై ప్రత్యేక శ్రద్ధ వహించాలి..**
**జాతీయ ఓటరు దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించాలి..**
**నూతన ఓటర్లకు ఓటరు కార్డు ఐడీ కార్డులు పంపిణీ చేయాలి..**
**రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్‌రాజ్.**

**వనపర్తి ప్రతినిధి, జనవరి 20 ప్రభాతవార్త:** పీఎస్ఈ ఓటర్ల జాబితా ఫీల్డ్ వెరికేషన్ 100% పూర్తి చేయాలని అన్ని జిల్లాల కలెక్టర్ లకు రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్‌రాజ్ ఆదేశించారు. శుక్రవారం హైదరాబాద్ నుండి ప్రధాన ఎన్నికల అధికారి సంయుక్త ప్రధాన ఎన్నికల అధికారి టి.రవి కిరణ్ తో కలిసి జిల్లా కలెక్టర్ లతో జాతీయ ఓటర్ దినోత్స వాన్ని పీఎస్ఈ ఎంట్రీ ధృవీకరణ, ఓటర్ ఎపిక్ కార్డుల జారీ, ఓటర్ ఐడీతో ఆధార్ అనుసంధానం ప్రక్రియపై వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈనెల 25వ తేదీన జాతీయ దినోత్సవం ను పురస్కరించుకోని నూతన ఓటరు జాబితా ఓటర్ కార్డుల పంపిణీ చేపట్టాలని ఆయన తెలిపారు. రాబోయే 15 రోజుల్లో ఓటరు జాబితాలో ఉన్న పీఎస్ ఈ ఎంట్రీలను 100% ఫీల్డ్ వెరిఫికేషన్ పూర్తయ్యేలా జిల్లా ఎన్నికల అధికారులు చర్యలు తీసుకోవాలని ఆయన ఆదేశించారుజ జనవరి 25న జాతీయ ఓటరు దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించేందుకు అవసరమైన అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని ఆయన సూచించారు. ప్రతి జిల్లాలో ఎన్నికల కమీషన్ చే జారీ





వీడియో కాన్ఫరెన్సులో మాట్లాడుతున్న రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్ రాజ్

చేసిన సాంగ్ ను మైకుల ద్వారా వినిపించాలని అనంతరం అందరితో ప్రతిజ్ఞ చేయించాలని 80 సంవత్సరాలు నిండిన ఓటర్లను నూతన ఓటర్లను సన్మానించేందుకు ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్లకు ఆయన సూచించారు. ఎన్నికల కమీషన్ అందించే ఓటరు కు సంబందించిన పాటను స్థానిక కేబుల్ ఛానెళ్లలో సినిమా థియేటర్లలో ప్రదర్శించాలని ఆయన సూచించారు. ఓటరు దినోత్సవం నథింగ్ లైక్ ఓటింగ్ ఐ ఓట్ ఫర్ ష్యూర్ దీని ప్రకారం త్రి ఒక్కరు ఎన్నికల సమయంలో ఓటుఉ హక్కు తప్పనిసరిగా వినియోగించేలా అవగాహన కల్పించాలని ఆయన ఆదేశించారు. జిల్లాలో ఉన్న ప్రతి గ్రామంలో, మున్సిపాలిటీలలో సైతం ఓటరు దినోత్సవాన్ని నిర్వహించి ప్రతిజ్ఞ చేయించాలని ఆయన సూచించారు. రాష్ట్ర వ్యాప్తంఆ ఉన్న 35వేల పోటింగ్ కేంద్రాల పరిధిలో ఉన్న 12లక్షల పీఎస్ఈ ఎంట్రీలను బూత్ స్థాయి అధికారులు రాబోయే 15 రోజుల్లో 100% ఫీల్డ్ వెరిఫికేషన్ పూర్తి చేయాలని



వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్న కలెక్టర్ షేక్‌యాస్మిన్ భాష

ఆయన సూచించారు.

కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు జిల్లా ఎన్నికల అధికారులు తగు చర్యలు తీసుకోవాలని ఆయన సూచించారు. ఒకే ఓటరుకు రెండు చోట్ల ఓటరు నమోదు ఉన్న 12లక్షల్లో కేసుల్లో దాదాపు 80% మేర ఫీల్ వెరికేషన్ చేసే సమయంలో పరిష్కారం అవుతుందని, ఫీల్డ్ వెరికేషన్ పై ప్రత్యేక శ్రద్ధ వహించాలని ఆయన ఆదేశించారు. జిల్లా కలెక్టర్ షేక్ యాస్మిన్ భాష మాట్లాడుతూ పీఎస్ఈ వెరిఫికేషన్ పూర్తి చేసినట్లు ఆమె తెలిపారు. జిల్లాలో ఆధార్ లింకేజీ దాదాపు పూర్తి అయిందని రానున్న 15 రోజుల్లో బీఎల్ఓల వారీగా రూట్ మ్యాప్ తయారు చేసి మానిటర్ చేసి పురోగతి సాధించడం జరుగుతుందని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ ఆశీశ్ సంగ్వాన్, డి.వేణుగోపాల్, ఆర్డీఓ పద్మావతి, ఎంఆర్ఓ రాజేందర్ గౌడ్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# వ్యవసాయం లేకుంటే భవిష్యత్తు లేదు..



**వ్యవసాయ యాంత్రీకరణకు ట్రాక్టర్లు వాడిన భూమి ఉన్న ప్రతి రైతు కాడెద్దులను పెంచుకోవాలి..**
**పెబ్బేరు లో రాష్ట్రస్థాయి బండలాగుడు పోటీలు ప్రారంభం..మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి**

**వనపర్తి ప్రతినిధి, జనవరి 20 ప్రభాతవార్త:** వ్యవసాయం లేకుంటే భవిష్యత్ లేదు రైతు లేకుంటే మానవాళికి ఆహారం లేదు ప్రతి ఒక్కరు వ్యవసాయ యాంత్రీకరణకు ట్రాక్టర్లు ఉపయోగించిన భూమి ఉన్న ప్రతి ఒక్కరు కాడెద్దులను కచ్చితంగా పెంచుకోవాలని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి సూచించారు. శుక్రవారం వనపర్తి జిల్లా పెబ్బేరు పట్టణంలో వ్యవసాయ మార్కెట్ యార్డులో శ్రీ చౌడేశ్వరిమాత బ్రహ్మోత్సవాల సందర్బంగా రాష్ట్రస్థాయి ఎద్దుల బండలాగుడు పోటీలను మంత్రి ప్రారంభించారు. పెబ్బేరులో అంబేద్కర్ భవనంలో నిర్వహిస్తున్న కంటి వెలుగు శిబిరాన్ని మంత్రి సందర్శించారు. అనంతరం పెబ్బేరుకు చెందిన యువరైతు సిద్దేశ్వర్ రెడ్డి, బ్రహ్మనంద రెడ్డిలు 4 ఎకరాల్లో బంగినపల్లి నీలం రసాల మామిడి సాగును మంత్రి పరిశీలించి రైతులను అభినందించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ట్రాక్టర్ నుండే వచ్చే పొగతో కాలుష్యం ఏర్పడుతున్నప్పటికీ పశువుల నుండి పేడతో పంటకు ఆరోగ్యాన్ని పెంపొందిచుకోవచ్చని అన్నారు. పశు జాతిని పాడికోసం వ్యవసాయ ఎరువుల కోసం ప్రోత్సహించాలని ఆయన రైతులకు సూచించారు. ఏదీ లేకున్న మానవుడు మనుగడ సాధించగలడని ఆహారం లేనిదే ఎవరు బ్రతకలేరని ఎద్దుల బండ



బండలాగుడు పోటీలను ప్రారంభిస్తున్న మంత్రి

పోటీలను, బండలాగుడు పోటీలను ప్రతి ఒక్కరు ఆదరించాలని అన్నారు.



రిబ్బన్ కట్ చేసి పోటీలను ప్రారంభిస్తున్న మంత్రి



యువ రైతులు పండించిన మామిడికాయలను పరిశీలిస్తున్న మంత్రి

# ఓటమి భయంతోనే బీఆర్ఎస్‌గా మార్పు...

- లిక్కర్ స్కాంతో సంబంధం ఉన్న సీఎంలు ఖమ్మం సభకు..
- 2024 ఎన్నికలే లక్ష్యంగా ముందుకు సాగాలి
- బీజేపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గుజ్జుల ప్రేమేందర్‌రెడ్డి



మాట్లాడుతున్న బీజేపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ప్రేమేందర్‌రెడ్డి

**మహబూబ్‌నగర్ ప్రతినిధి, జనవరి20, ప్రభాతవార్త:** రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో ఓటమి భయంతోనే టీఆర్ఎస్‌ను బీఆర్ఎస్‌గా పేరు మార్చారని బీజేపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గుజ్జుల ప్రేమేందర్‌రెడ్డి అన్నారు. శుక్రవారం మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలోని బీజేపీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఎన్నికల హామీలు నెరవేర్చడంతో టీఆర్ఎస్ విఫలమైనదన్నారు. టీఆర్ఎస్ పేరుతో మరోసారి ఎన్నికలకు వెళ్తే ఓటమి తప్పదని భావించి బీఆర్ఎస్‌గా పేరు మార్చి దేశంలో మార్పు తీసుకొస్తానని సీఎం కేసీఆర్ పగటి కలలు కంటున్నాడని విమర్శించారు. ఢిల్లీ లిక్కర్ స్కాంలో ఉన్న పార్టీ ముఖ్యమంత్రులే ఖమ్మ సభకు వచ్చారని మిగిలిన ఏ ఒక్కరూ రాలేదన్నారు. కమ్యూనిస్ట్ పార్టీ నేతలు నిన్నమొన్నటి దాకా తిట్టి కేవలం బీజేపీని ఓడించేందుకే టీఆర్ఎస్‌తో జతకట్టడం చూస్తుంటే ప్రజల సమస్యలపై వారికి ఉన్న శ్రద్ధ ఏమిటో అర్థమవుతుందన్నారు. తెలంగాణలో మూతపడ్డ చక్కెర ఫ్యాక్టరీ గురించి మాట్లాడకుండా విశాఖ ఉక్కు గురించి మాట్లాడడం విడ్డూరంగా ఉందన్నారు. తెలంగాణ-ఆంధ్రా మధ్య ఉన్న కృష్ణా జలాల పంపకంలో 219 టీఎంసీలకే ముఖ్యమంత్రి ఎందుకు సంతరం చేశారో చెప్పాలన్నారు. ఒకే జిల్లా ఒకే ప్రాజెక్ట పేరుతో ఉమ్మడి పాలమూరు జిలల్లాలో మామిడి ఉత్పత్తి కేంద్రాన్ని కేంద్రం ఏర్పాటు చేసిందన్నారు. సికింద్రబాద్- మహబూబ్‌నగర్‌కు డబ్లింగ్ రేత్వే లైన్ వేయిసినట్లు తెలిపారు. కృష్ణానదిపై తీగల వంతెనకు కేంద్రం నిధులు మంజూరు చేసిందన్నారు. 18నెలల్లో 19 బోగీలతో స్వదేశీ పరిజ్ఞానంతో వందేభారత్ రైలును తయారు చేసినట్లు తెలిపారు. తెలంగాణలో టీఆర్ఎస్, కాంగ్రెస్ కలిసి అధికారాన్ని పంచుకున్నాయని, ప్రస్తుతం టీఆర్ఎస్, ఎంఐఎం కలిసి అధికారంలో ఉన్నాయన్నారు. బీజేపీ కాంగ్రెస్‌తోకాని ఎంఐఎం తోకాని అధికారాన్ని పంచుకోలేదన్నారు. రాజకీయ లబ్ధికోసమే తెలంగాణ ప్రజల సమస్యలను టీఆర్ఎస్ వాడుకుంటున్నదన్నారు. కార్యక్రమంలో పార్టీ జిల్లా అధ్యక్షుడు వీరబ్రహ్మాచారి, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పడాకుల బాలరాజు, పద్మజా రెడ్డి, పాలమూరు – మిగతా2లో..

# కంటికి వెలుగు నింపిన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం..

**ప్రజల ఆరోగ్యం ముఖ్యం వ్యవసాయశాఖ మంత్రి నిరంజన్‌రెడ్డి**

**పెద్దమందడి, జనవరి 20 ప్రభాతవార్త :** సర్వేంద్రియానామ్ నయనం ప్రధానం అన్న విధంగా ప్రతి మనిషికి కంటి చూపు బాగుంటే మనిషి మరణం వరకు కూడా ఏదో విధంగా బ్రతకవచ్చని రాష్ట్ర వ్యవసాయశాఖమంత్రి నిరంజన్‌రెడ్డి అన్నారు. మండల పరిధిలోని వెల్టూరు గ్రామంలో రెండోవిడత కంటి వెలుగు కార్యక్రమాన్ని సందర్శించారు. మండల పరిధిలోని వెల్టూరు గ్రామాలలో రెండోవిడత కంటి వెలుగు కార్యక్రమాన్ని సందర్శించారు. రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కంటి వెలుగు కార్యక్రమం ప్రతి ఒక్కరిలోనూ వెలుగు నింపుతుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. గ్రామాల్లో నిర్వహించే కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో సర్పంచ్ శ్రీనివాస్‌రెడ్డి, జడ్పీటిసి రఘుపతిరెడ్డి, వెల్టూరు గ్రామ రైతు కమిటి అధ్యక్షులు చిన్న రఘువర్ధన్‌రెడ్డి, వైస్ ఎంపిపి రఘుప్రసాద్, జిల్లా గొర్రెల సంఘం అధ్యక్షులు జిల్లా గొర్రెల డైరెక్టర్ నాగేంద్ర యాదవ్, మాజీ జడ్పీటిసి కొమ్ము వెంకటస్వామి, వనపర్తి మార్కెట్ డైరెక్టర్ నడిమింటి శివశంకర్, సింగిల్‌విండో ఉపాధ్యక్షులు కుమార్ యాదవ్, కృష్ణారెడ్డి, భాస్కర్‌రెడ్డి, దొండగుంటపల్లి కొన్నూరు శ్రీనివాస్‌రెడ్డి, జిల్లా ఎస్సీ సెల్ నాయకులు సురేష్ కుమార్, బుచ్చిలింగం, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న మంత్రి నిరంజన్‌రెడ్డి

# ఎమ్మెల్యే ఆల సమక్షంలో 40మంది బీఆర్ఎస్‌లో చేరిక..



ఎమ్మెల్యే ఆల సమక్షంలో పార్టీలో చేరుతున్న వివిద పార్టీలకు చెందిన దేవరకద్ర కార్యకర్తలు

**దేవరకద్ర, జనవరి 20 ప్రభాతవార్త:** దేవరకద్ర పట్టణంలోని దాదాపు వివిద ప్రార్టీలకు చెందిన దాదాపు 40 మంది కార్యకర్తలు గురువారం రాత్రి ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు. స్థానిక 13,14 వార్డులకు చెందిన వీరంతా అన్నాసాగర్‌లోని ఎమ్మెల్యే ఆల క్యాంపస్ కార్యాలయంలో శ్రీ ఈశ్వర వీరప్పయ్య దేవస్థానం మాజీ చైర్మెన్ కొండ భాస్కర్‌రెడ్డి అధ్వర్యంలో బీఆర్ఎస్‌లో చేరారు. దీంతో పార్టీలో కలిసిన వారందరికి ఎమ్మెల్యే ఆల పార్టీ కండువా కప్పి సాదరంగా ఆహ్వానించారు.

**పార్టీ పటిష్టతకు పాడుపడాలి: ఎమ్మెల్యే ఆల..**

దేవరకద్ర పట్టణంలోని దాదాపు వివిద ప్రార్టీలకు చెందిన దాదాపు 40 మంది కార్యకర్తలు బీఆర్ఎస్‌లోకి చేరిన సందర్భంగా వారిని ఉద్దేశించి ఎమ్మెల్యే ఆల మాట్లాడారు. పార్టీ పటిష్ఠతకు ప్రతి ఒక్కరు పాటుపడాలన్నారు. ప్రభుత్వం ప్రజలకోసం ప్రవేశపెట్టిన సంక్షేమపథకాలను ప్రజలకు వివరించాలన్నారు. రాష్ట్రంలో అమలవుతున్న సంక్షేమ పథకాలకు,అభివృద్ధికి ఆకర్షితులై వివిద పార్టీలకు చెందిన చాలామంది బీఆర్ఎస్ పార్టీలో చేరుతున్నారన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ మండల పార్టీ అధ్యక్షుడు జెట్టినరసింహ్మారెడ్డి,మాజీ అధ్యక్షుడు కుర్వ కెంగూరి శ్రీకాంత్‌యాదవ్,బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు మున్నూరు బాల్‌రాజ్,మాజీ యంపీటీసీ ఉస్కిళ్ళ వెంకట్రాములు,దేవరకద్ర పీఏసిఎస్ చైర్మెన్ నరేందర్‌రెడ్డి,మూడా సభ్యుడు కరుణం రాజు,నాయకులు కొండ శ్రీనివాస్‌రెడ్డి,కొండ భాస్కర్‌రెడ్డి,ఉమ్మిగారి వెంకటేశ్,కొండల్,శ్యాం,గోపాల్,భవానిశంకర్,వెంకటేశ్, ఖాజా,అమీర్,చాంద్‌పాష,అక్బర్,నవాబ్,రాధాకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## ప్రకృతి ఆకుల ప్లేట్లను ఆవిష్కరించిన రాష్ట్ర పర్యావరణ అటవీశాఖ మంత్రివర్యులు ఇంద్రకరణ్‌రెడ్డి



**కల్వకుర్తి, జనవరి20, ప్రభాత వార్త:**కల్వకుర్తి సమీపంలోని కొట్ర చౌరస్తాలో ఇటీవల నూతనంగా నెలకొల్పిన పేపర్ ప్లేట్లు కుటీర పరిశ్రమలో సరికొత్త ఆలోచనతో ఆకులతో పర్యావరణ పరిరక్షణ విస్తరాకుల ప్లేట్లను రాష్ట్ర పర్యావరణ అటవీశాఖ మంత్రివర్యులు అల్లోల్ల ఇంద్రకరణ్‌రెడ్డి, జిల్లా కలెక్టర్ ఉదయ్‌కుమార్‌లు ఆవిష్కరించారు. మున్ననూర్‌లో రాష్ట్రఅటవీశాఖ ఏర్పాటుచేసిన కార్యక్రమానికి వెళ్తున్న మంత్రివర్యులు అల్లోలఇంద్రకరణ్‌రెడ్డికి కొట్ర చౌరస్తాలో కల్వకుర్తి మున్సిపల్ చైర్మన్ ఎడ్మ సత్యం, జిల్లా కలెక్టర్ పి.ఉదయ్ కుమార్‌లు ఘన స్వాగతం పలికారు. అనంతరం మంత్రి మాట్లాడుతూ ప్లాస్టిక్‌ను తరిమికొట్టి ఆకులతో ఆరోగ్య ఆయుష్‌ను ఏర్పరుచుకోవాలని ప్రజలకు పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ఎంపీ రాములు, రాష్ట్ర శాఖ కార్పొరేషన్ చైర్మన్ వంటెరు ప్రతాప్‌రెడ్డి, కౌన్సిలర్ సైదులుగౌడ్, ఎస్వీ ప్రొడక్ట్స్ యజమాన్యం మొగిలి దుర్గప్రసాద్, మేకల రాజేందర్, అటవీశాఖ అధికారులు తదితరులు ఉన్నారు.

## బాదేపల్లి వ్యవసాయ మార్కెట్‌లో రైతుల గోస

**జడ్చర్ల,జనవరి 20 ప్రభాతవార్త :** బాదేపల్లి వ్యవసాయ మార్కెట్ యార్డులో వ్యాపారులు, కరిధుదారుల మధ్య సమన్వయలోపంతో శుక్రవారం క్రయ విక్రయాలు స్తంభించాయి. రైతుల గోస పాలక వర్గానికి పట్టకపోడంతో పలు విమర్శలకు తావిస్తోంది. జడ్చర్ల మార్కెట్ యార్డులో ఇటీవలే నూతనపాలక వర్గం ఏర్పడింది. కానీ రైతు సమస్యలపై ఏ ఒక్కరికి అవగాహన లేకపోవడంతో కేవలం పదవులకు పరిమితం అవుతున్నారు. తెలంగాణ ప్రభుత్వం ఏర్పడి తొమ్మిది సంవత్సరాలు అవుతున్నా బాదేపల్లి మార్కెట్ అభివృద్ధికి నోచుకోకపోవడం చర్చనీయాంశంగా మారింది. ఎన్నిపాలక వర్గాలు మారినా రైతులకు అండగా ఉండే నాయకుడు లేకపోవడం గమనార్హం. పాలకవర్గం పబ్లిసిటికి ఇచ్చే ప్రాధాన్యత రైతుల సమస్యలకు ఇస్తే మార్కెట్ యార్డు అభివృద్ధి చెందుతుందని రైతులంటున్నారు. అసలే వ్యవసాయ దిగుబడులకు ధరలు లేకపోవడంతో రైతుల పరిస్థితి ఆగమ్యగోచరంగా మారింది. శుక్రవారం ధరల కేటాయింపుకు సంబంధించి వ్యాపారులు టెండర్లు వేయకపోవడంతో కుప్పల వద్ద రైతులు పడిగాపులు కాస్తున్నారు.

## అన్ని వర్గాల సంక్షేమమే సీఎం కేసీఆర్ ధ్యేయం:జెడ్పీటీసీ



**నాగర్‌కర్నూల్ ప్రతినిధి, జనవరి 20, ప్రభాతవార్త:** అన్ని వర్గాల సంక్షేమమే సీఎం కేసీఆర్ ధ్యేయమని జెడ్పీటీసీ శ్రీశైలం అన్నారు. నాగర్‌కర్నూల్ మండల పరిధిలోని పెద్ద ముదునూర్ గ్రామంలోని 2 వార్డులో ఎమ్మెల్యే మర్రి జనార్ధన్‌రెడ్డి రూ. 13.50లక్షల నిధులచే గ్రామ సర్పంచ్ స్వామి, ఎంపీటీసీ కృష్ణయ్యలతో కలిసి జెడ్పీటీసీ శ్రీశైలం భూమి పూజ చేసి పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా జెడ్పీటీసీ మాట్లాడుతూ సీఎం కేసీఆర్ కారుణ జన్మడని, ఎవ్వరు ఊహించనటువంటి పథకాలను ప్రవేశపెట్టి అమలు చేస్తున్న ఘనత సీఎం కేసీఆర్‌కే దక్కుతుందన్నారు. అభివృద్ధి నిరంతర ప్రక్రియగా కొనసాగుతుందన్నారు. గ్రామాభి వృద్ధికి నిధులు మంజూరు చేసిన ఎమ్మెల్యేకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో డిప్యూ టీ సర్పంచ్ భగవంత్, మాజీ ఉప సర్పంచ్ రాంరెడ్డి, వార్డు సభ్యులు తలారి శ్రీనివాసులు, లింగ స్వామి, రాములు, గ్రామస్తులు బొందయ్య, కురుమూర్తి, విష్ణువర్ధన్‌రెడ్డి, నరసింహ, వెంకటేష్, గోవిందు, పెద్ద వెంకటయ్య, చెన్నయ్య, ఆంజనేయులు, బిచ్చుల్‌గౌడ్, బక్కయ్య, సలీం, శివగౌడ్ తదితరులు ఉన్నారు.

## దళిత గిరిజన ఆత్మగౌరవ సభను విజయవంతం చేయండి...

**కల్వకుర్తి, జనవరి 20, ప్రభాతవార్త:**నాగర్‌కర్నూల్ జిల్లా బీజనపల్లి మండలంలో ఈ నెల 22నాడు మధ్యాహ్నం నిర్వహిస్తున్న దళిత గిరిజన ఆత్మగౌరవ సభను విజయవంతం చేయాలని కల్వకుర్తి బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు కాయితీ విజయ్‌కుమార్‌రెడ్డి పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీఆర్ఎస్ ప్రభుత్వంలో ప్రశ్నించే గొంతులను నొక్కేస్తుందని, బీఆర్ఎస్ ప్రభుత్వానికి నిరసనగా డీసీసీ జిల్లా అధ్యక్షులు, అచ్చంపేట మాజీ ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ ఆధ్వర్యంలో దళిత గిరిజన ఆత్మగౌరవ సభను నిర్వహిస్తున్నామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి మాణిక్యం త్రివారి,పీసీసీ అధ్యక్షులు ఎనుముల రేవంత్‌రెడ్డి, పీసీసీ ఉపాధ్యక్షులు మల్లురవి, మాజీ మంత్రి నాగం జనార్ధన్‌రెడ్డి, ఏఐసీసీ కార్యదర్శి చల్లా వంశీచంద్‌రెడ్డిలు ముఖ్య అతిథులుగా విచ్చేస్తున్నారని, ఈ సభకు కాంగ్రెస్ పార్టీ అనుబంధ సంఘాల నాయకులు, కార్యకర్తలు, ప్రజలు అధిక సంఖ్యలో విచ్చేసి విజయవంతం చేయాలన్నారు.

## పెండింగ్‌లో ఉన్న ఫీజు రీయింబర్స్‌మెంట్‌ను ప్రభుత్వం వెంటనే విడుదల చేయాలి



**కల్వకుర్తి, జనవరి 20, ప్రభాతవార్త:**పెండింగ్‌లో ఉన్న విద్యార్థుల ఫీజు రీయింబర్స్‌మెంట్‌ను ప్రభుత్వం వెంటనే విడుదల చేయాలని బీజేవైఎం మండల అధ్యక్షులు పద్మ పరుశరాం పేర్కొన్నారు. బీజేవైఎం రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు శుక్రవారం కల్వకుర్తి పట్టణంలో కళాశాలల విద్యార్థులతో కలిసి ధర్నా, నిరసన కార్యక్రమాన్ని పాలమూరు చౌరస్తాలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో నెలకొన్న విద్యార్థి సమస్యలను ఎత్తి చూపుతూ పెండింగ్‌లో ఉన్న రూ.2200 కోట్ల ఫీజు రీయింబర్స్‌మెంట్ స్కాలర్‌షిప్స్‌ను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. పెండింగ్‌లో ఉన్న ఫీజు రీయింబర్స్‌మెంట్ స్కాలర్‌షిప్స్ మరియు విద్యార్థుల సమస్యలను పరిష్కరించకపోతే రానున్న రోజుల్లో బీజేవైఎం ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఉద్యమాలు చేస్తుందని ఆయన హెచ్చరించారు. కార్యక్రమంలో బీజేపీ జిల్లా జనరల్ సెక్రటరి సూర్యకృష్ణగౌడ్, నాయకులు పర్వతాలు, నవీన్, శివశంకర్, చింటు, విద్యార్థులు తదితరులు ఉన్నారు.

## బీజేవైఎం ఆధ్వర్యంలో ప్రభుత్వ దిష్టిబొమ్మ దహనం

**వెల్దండ, జనవరి 20, ప్రభాతవార్త:**వెల్దండ మండల కేంద్రంలోని హైదరాబాద్-శ్రీశైలం ప్రధాన జాతీయ రహదారిపై గల బీజేవైఎం ఆధ్వర్యంలో బీఆర్ఎస్ ప్రభుత్వ దిష్టిబొమ్మను బీజేపీ దళితమోర్చా జిల్లా అధ్యక్షులు కుర్మిద్ద యాదగిరి, బీజేవైఎం అ సెంబ్లీ కో కన్వీనర్ మల్లేష్‌ల ఆధ్వర్యంలో దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రంలో 18 లక్షలకు పైగా విద్యార్థులకు ఫీజు రీయింబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్స్‌ను విడుదల చేయకుండా విద్యార్థుల జీవితాలను బుగ్గిపాలు చేస్తుందన్నారు. బకాయిలు ఉన్న ఫీజు రీయింబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్స్‌ను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు.కార్యక్రమంలో సింగిల్‌విండో డైరెక్టర్ రాజేందర్‌రెడ్డి, బాదేపల్లి కొండలు,అనిల్,శివప్రకాష్,శివ,బాబి,ప్రదీప్,రాము,వంశీ,చరణ్ తదితరులు ఉన్నారు.

## పుణ్యక్షేత్రాల ముందు ఏర్పాటు చేసిన చెక్‌పోస్టులను తొలగించాలని మంత్రికి వినతి



**అచ్చంపేట,జనవరి 20, ప్రభాతవార్త:**అచ్చంపేట మండలంలోని ఉమా మహేశ్వరం, పదర మండలంలోని మద్దిమడుగు పుణ్యక్షేత్రాలకు వెళ్లే దారిలో ఫారెస్ట్ అధికారులు ఏర్పాటు చేసిన చెక్‌పోస్టులను ప్రభుత్వం వెంటనే తొలగించాలని బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి గంగిశెట్టి నాగరాజు, సీనియర్ నాయకులు బొడ్డుపల్లి శ్రీనివాసులు పేర్కొన్నారు. అమ్రాబాద్ మండలం మున్ననూర్ పర్యటనకు విచ్చేసిన రాష్ట్ర అటవీశాఖ అధికారి అల్లోల ఇంద్రకరణ్‌రెడ్డికి స్థానిక బీజేపీ నాయకులు పుణ్యక్షేత్రాల ముందు ఏర్పాటు చేసిన చెక్‌పోస్టులను తొలగించాలని వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఏజెన్సీ ప్రాంతంలో ఎస్సీ, ఎస్టీ, బీసీలు ఎక్కువగా ఉన్నారని, ఫారెస్ట్ చెక్‌పోస్టు అధికారులకు డబ్బులు చెల్లించి దేవాలయం వద్ద టికెట్లు కొనుగోలు చేయాలని పరిస్థితిలో ప్రజలు ఉన్నారని, అలాంటి ప్రజలు దైవ దర్శనాలకు దూరమవుతున్నారన్నారు.కావున వెంటనే రెండ్ చెక్ పోస్టులను ఎత్తివేసి ప్రజలు దేవాలయాలను దర్శించుకునే వీలు కల్పించాలన్నారు. వినతి పత్రం అందించిన వారిలో బీజేపీ నాయకులు గోలి శివ, శాంతికుమార్, వాళ్వాయి రాజు తదితరులు ఉన్నారు.

## భారతీయ జనతా పార్టీ బలోపేతానికి కృషిచేసిన జిల్లా అధ్యక్షుడు ఎస్.రామచంద్రారెడ్డి



**ధరూర్,జనవరి 20 ప్రభాతవార్త :** మండల పరిధిలోని నర్సందొడ్డి, ఖమ్మంపాడు, ఉప్పేరు, గూడెం దొడ్డి, మాల్‌దొడ్డి గ్రామాలలో అధ్యక్షురాలు డికె అరుణ సూచన మేరకు పోలింగ్‌బూత్ పరిశీలన కార్యక్రమానికి వెళ్లి అక్కడే కార్యకర్తలకు, నాయకులకు సూచనలు, సలహాలు ఇస్తూ జిల్లా అధ్యక్షులు ఎస్. రామచంద్రారెడ్డి దిశానిర్దేశం చేశారు. ఈ కార్యక్రమం మిర్జాపురం రామచంద్రారెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు కురువ కిష్టన్న, ఉప్పేరు సర్పంచ్ మాశమ్మ, అంజిరెడ్డి, వసీం, సుధాకర్‌రెడ్డి, ఖమ్మంపాడు సర్పంచ్ పార్వతమ్మ, సరళమ్మ, లక్ష్మిరెడ్డి, కృ ష్ణారెడ్డి, నర్సందొడ్డి కృష్ణారెడ్డి, నారాయణరెడ్డి, రామచందర్, గుడ్డందొడ్డి ఎంపిటిసి సహదేవుడు, నరసింహులు, సుధాకర్‌రెడ్డి, సింగిల్ విండో డైరెక్టర్ జంగిలప్ప, మాల్‌దొడ్డి ఉపసర్పంచ్ సిద్దయ్య, పాండు, రాఘవేంద్ర పాల్గొన్నారు.

## ప్రభుత్వాసుపత్రిలో సరైన వైద్యం అందక వ్యక్తి మృతి...

**- ఆసుపత్రి డాక్టర్లు, సిబ్బంది నిర్లక్ష్యం వల్ల నిండు ప్రాణం బలి**



సమావేశంలో మాట్లాడుతున్న డీసీసీ జిల్లా అధ్యక్షులు, అచ్చంపేట మాజీ ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ

**అచ్చంపేట, జనవరి 20, ప్రభాతవార్త:**నల్లమల్ల ప్రాంతంలో వైద్య పరంగా చాలా మంది ప్రజలు ఇబ్బందులు పడుతూ సుదూర ప్రాంతాలకు వైద్యం కోసం వెళ్లాల్సి న దుస్థితి బంగారు తెలంగాణలో ఏర్పడిందని డీసీసీ జిల్లా అధ్యక్షులు, అచ్చంపేట మాజీ ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ పేర్కొన్నారు. అచ్చంపేటలోని ప్రభుత్వాసుపత్రిలో డాక్టర్ల నిర్లక్ష్యం కారణంగా ప్రాణాలు గాల్లో కలిసి పోతున్న ప్రభుత్వం, ఎమ్మెల్యే మాత్రం పట్టనట్లు వ్యవహరిస్తున్నారని ఆయన దుయ్యబట్టారు. నల్లమల్ల ప్రాంతానికి అచ్చంపేటలో ఆసుపత్రి ఉన్న కూడా సరైన వసతులు, వైద్యులు లేకపోవడంతో చికిత్స కోసం వచ్చిన వారు చికిత్స అందక మృతి చెందుతున్న కూడా ప్రభుత్వంలో ఎలాంటి చలనం లేదని పేర్కొన్నారు. అచ్చంపేట పట్టణంలోని ఇందిరనగర్ కాలనీకి చెందిన ఎస్‌కే శేషావలి శుక్రవారం ఉదయం అస్వస్థతకు గురి కావడంతో గమనించిన కుటుంబ సభ్యులు స్థానిక ప్రభుత్వాసుపత్రికి తరలించారు. ఆసుపత్రిలో ని వైద్య సిబ్బంది, నర్సులు సకాలంలో చికిత్స అందించకపోవడం వల్ల శేషావలి మృతి చెందాడని ఆయన ఆరోపించారు. ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ నెల రోజుల్లో 100 పడకల ఆసుపత్రిని ప్రారంభించకపోతే కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో 10వేల మందితో ఆసుపత్రి ముందు పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమం నిర్వహించి ధర్నా కార్యక్రమం చేపడుతామని ఆయన హెచ్చరించారు. వైద్య ఆరో గ్య శాఖ మంత్రికి మరియు వైద్య విధాన పరిషత్ కమీషనర్‌కు, జిల్లా వైద్యాధికారులకు స్థానికంగా ఉన్నటువంటి ఆసుపత్రుల్లో నెలకొన్న సమస్యలపై, డాక్టర్ల నిర్లక్ష్య వైఖరిపై ఫిర్యాదు చేస్తామని పేర్కొన్నారు. మృతి చెందిన శేషావలి కుటుంబాన్ని ప్రభుత్వ పరంగా ఆదుకొని వారి కుటుంబంలో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం కల్పించాలన్నారు. కార్యక్రమంలో కౌన్సిలర్ గౌరి శంకర్, నర్సయ్యయాదవ్, మాజీ ఎంపీపీ రామనాథం, వెంకట్‌రెడ్డి, అంతటి మల్లేష్, యుగేందర్‌గౌడ్, రాజగోపాల్, భరత్‌కుమార్, గణేష్, ముత్యాలు, పవన్, అజయ్, దశరథ్, శివ, వినోద్,నరసింహ తదితరులు ఉన్నారు.

## ఫీజు రియాంబర్స్‌మెంట్ వెంటనే విడుదల చేయాలి..

**పెండింగ్‌లో ఉన్న స్కాలర్‌షిప్‌లు బిజెవైఎం జిల్లా అధ్యక్షుడు కొత్తకోట కిరణ్‌కుమార్‌రెడ్డి**



మహబూబ్‌నగర్‌లో ధర్నా చేస్తున్న బిజెవైఎం నాయకులు

**మహబూబ్‌నగర్ ప్రతినిధి,జనవరి 20 ప్రభాతవార్త :** బిజెవైఎం మహబూబ్‌నగర్ జిల్లా శాఖ ఆధ్వర్యంలో అంబేద్కర్ చౌరస్తాలో ప్రభుత్వ దిష్టిబొమ్మ దహనం చేశారు. ఈసందర్భంగా కిరణ్‌కుమార్‌రెడ్డి మాట్లాడుతూ స్వరాష్ట్ర సాధనలో విద్యార్థి త్యాగాలు మర్చిపోలేనివన్నారు. స్వరాష్ట్రంలో బిఆర్ఎస్ పాలనలో విద్యార్థి జీవితాలు సతమతమవుతున్నాయన్నారు. పెండింగ్‌లో ఉన్న 18 లక్షల విద్యార్థుల 5300ల కోట్ల స్కాలర్‌షిప్,ఫీజు రియాంబర్స్‌మెంట్ నిధులను వెంటనే విడుదల చేయాలన్నారు. అదేవిధంగా పెండింగ్‌లో ఉన్న స్కాలర్‌షిప్, ఫీజు రియాంబర్స్‌మెంట్ ఇప్పించలేని అసమర్ధ విద్యాశాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. నియంత పాలనలో నిరుపేద విద్యార్థికి అందని ద్రాక్షలా ఉన్నత చదువులు ఉన్నాయన్నారు. ఓ విద్యార్థి మేలుకో మీ హక్కులకై ఉద్యమించగ బిజెవైఎం అండతో కదిలిరా అంటూ నినదించారు. లక్షలాది మంది విద్యార్థులు రోడ్డుపాలు అవుతున్నా పట్టించుకోని కెసిఆర్ ప్రభుత్వం వెంటనే గద్దె దిగాలంటూ డిమాండ్ చేశారు.గత మూడుసంవత్సరాలుగా చెల్లించని ఫీజు రియాంబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్‌లు, అర్ధాంతరంగా చదువుకు దూరం అవుతున్న నేపథ్యంలో నిరుపేద విద్యార్థులకు మద్దతుగా పోరాటాన్ని కొనసాగిస్తుందన్నారు.ఒకవైపు బకాయిలు చెల్లించని ప్రభుత్వం,మరోవైపు పూర్తి ఫీజు కట్టాలని యాజమాన్యం మధ్యలో అయోమయ పరిస్థితిలో ఉన్న విద్యార్థులకు అండగా బిజెవైఎం ముందుంటుందన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు తిరుపతి, ప్రధాన కార్యదర్శి ఆంజనేయులు, ఉపాధ్యక్షుడు గడ్డం నాగరాజు, కార్యదర్శులు కృష్ణంరాజు, దుర్గప్రసాద్, అధికార ప్రతినిధులు శ్రీధర్, నరేష్, పట్టణ అధ్యక్షుడు నవీన్‌రెడ్డి, మండలాల అధ్యక్షులు వేణు, శ్రీశైలం, రాము, నరేష్,శ్రీశైలం, నాయకులు ప్రవీణ్, వికాస్, అభిషేక్, గోపి, యాదయ్య, నర్సింహ తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర పథకాలు దేశ ప్రజలకు అందించేందుకే బీఆర్ఎస్...

**ఖమ్మం సభ బీఆర్ఎస్ శ్రేణుల్లో జోష్ నింపింది: జెడ్పీవైస్ చైర్మన్ ఠాకూర్ బాలాజీసింగ్**



మాట్లాడుతున్న జెడ్పీవైస్ చైర్మన్ ఠాకూర్ బాలాజీసింగ్

**వెల్దండ, జనవరి20, ప్రభాతవార్త:**తెలంగాణ రాష్ట్రంలో అలమవుతున్న సంక్షేమ పథకాలను దేశ ప్రజలకు అందించాలనే ఉద్దేశ్యంతో సీఎం కేసీఆర్ టీఆర్ఎస్ పార్టీని బీఆర్ఎస్ పార్టీగా మార్చారని జెడ్పీవైస్ చైర్మన్ ఠాకూర్ బాలాజీసింగ్ అన్నారు. వెల్దండ మండల పరిధిలోని కొట్ర చౌరస్తాలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో జెడ్పీవైస్ చైర్మన్ ఠాకూర్ బాలాజీసింగ్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో అమలవుతున్న రైతుబంధు, రైతు భీమా, కళ్యాణలక్ష్మి, మిషన్ కాకతీయ, మిషన్ భగీరథ, దళితబంధు, సాగునీటి ప్రాజెక్టుల ఏర్పాటు, 24 గంటల ఉచిత విద్యుత్‌తో పాటు మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలు రాష్ట్రంలో ఎటువంటి ఆటంకాలు లేకుండా నిరంతరాయంగా కొనసాగుతున్నాయన్నారు. సీఎం కేసీఆర్ దేశంలోనే మరే ఏ రాష్ట్రంలో లేని రైతు సంక్షేమ పథకాలను తెలంగాణలో ప్రవేశ పెట్టి దేశ రైతులందరు కేసీఆర్ పాలన వైపు చూస్తున్నారని ఆయన తెలిపారు. దేశ ప్రజలందరు బీఆర్ఎస్ ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ పథకాలకు ఆకర్షితుల వుతున్నారన్నారు. కేంద్రంలోని బీజేపీ పాలనలో ప్రజలకు ఒరిగిందేమి లేదని, రాష్ట్రంలోని కొన్ని పథకాలను కేంద్ర ప్రభుత్వం కాపీ కొడుతుందని ఆయన దుయ్యబట్టారు. ఖమ్మంలో జరిగిన బహిరంగ సభకు ముగ్గురు సీఎంలు పాల్గొనడం, తెలంగాణలో చేపడుతున్న సంక్షేమ పథకాలను వారి రాష్ట్రాల్లో అమలు చేస్తామని సూచించడం ఎంతో సంతోషకరంగా ఉందన్నారు. ఖమ్మం సభ బీఆర్ఎస్ శ్రేణుల్లో జోష్ నింపిందని, కల్వకుర్తి నియోజకవర్గంలో బీఆర్ఎస్ పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని, రాబోవు శాసనసభ పార్లమెంట్ ఎన్నికల్లో దేశంలో, రాష్ట్రంలో కేసీఆర్ నాయకత్వంలో అధికారంలోకి వస్తుందని, కలిసికట్టుగా నియోజకవర్గాన్ని అభివృద్ధి పరుస్తామన్నారు. విలేకరుల సమావేశంలో నాయకులు రామస్వామి, సాజ్యనాయక్, శంకర్‌నాయక్, రమేష్,ప్రశాంత్, సతీష్ తదితరులు ఉన్నారు.

## విద్యార్థులు క్రీడల్లో రాణించాలి.. జడ్చర్ల మున్సిపల్ చైర్‌పర్సన్



మదర్ థెరిసా చిత్రపటానికి పూలమాల వేస్తున్న చైర్‌పర్సన్ లక్ష్మి

**జడ్చర్ల,జనవరి 20 ప్రభాతవార్త :** ఫిబ్రవరి 3న స్థానిక ఎమ్మెల్యే డా.సి. లక్ష్మారెడ్డి జన్మదినాన్ని పురస్కరించుకుని శుక్రవారం పట్టణంలోని మదర్ థెరిస్సా యువజన సంఘం ఆధ్వర్యంలో జడ్చర్ల మున్సిపల్ పరిధిలోని 10వ వార్డులో గల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జడ్చర్ల పట్టణంలోని ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలో చదివే 7వ తరగతి నుండి 10వ తరగతి విద్యార్థినీ, విద్యార్థులకు కబడ్డి, ఖోఖో ఆటల పోటీలను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జడ్పీ వైస్ ఛైర్మన్ కోడ్గల్ యాదయ్య, మున్సిపల్ ఛైర్‌పర్సన్ దోరెపల్లి లక్ష్మి రవిందర్ పాల్గొని మదర్‌థెరిస్సా చిత్రపటానికి పూలమాల వేసి, జాతీయ క్రీడా జెండాను ఆవిష్కరించి ఆటలను టాస్‌వేసి ప్రారంభించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ క్రీడలు విద్యార్థులకు మానసిక ఉల్లాసాన్ని ఇవ్వడంతో పాటు శారీరక ధృఢత్వాన్ని ఇస్తాయన్నారు. కార్యక్రమంలో వార్డు కౌన్సిలర్ కుమ్మరి రాజు, కౌన్సిలర్లు శశికిరణ్, చైతన్య చౌహాన్, జ్యోతి కృష్ణారెడ్డి, బుక్క మహేష్, ముడా డైరెక్టర్ వై.జి. ప్రీతమ్, సింగిల్ విండో ఛైర్మన్ పాలెం సుదర్శన్‌గౌడ్, వ్యవసాయ మార్కెట్ మాజీ ఛైర్మన్ మాలిక్ షాకీర్, పాఠశాల ఛైర్మన్ ఆయేషాబేగం, హెచ్ఎం మహమూద్, బిఆర్ఎస్ సీనియర్ నాయకులు పాలాది రాంమోహన్, ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## వన్య ప్రాణుల సంరక్షణే ధ్యేయం..!

మొదటి పేజీ తరువాయి భాగం...

వినతిపత్రాన్ని అందించారు. సీఎం కేసీఆర్‌తో చర్చించి వాచర్ల సమస్యలను పరిష్కరించాలన్నారు. ఇక్కడ వసూలు చేసే టోల్ చార్జీల డబ్బులు 100శాతం గ్రామాలాభివృద్ధికి కేటాయించాలని,టోల్ చార్జీలు తగ్గించడమే కాకుండా స్థానికులకు టోల్ వసూలు నుంచి మినహాయింపు ఇవ్వాలని మంత్రి దృష్టికి తీసుకొచ్చారు. కోతుల బెడద ఉండటం వల్ల రైతులకు,చిరువ్యాపారులకు ఇబ్బందికరంగా ఉందని, చర్యలు తీసుకోవాలన్నారు. శివపార్వతులు నడియాడిన ప్రాంతం నల్లమల్ల ప్రాంతమని, ఈ ప్రాంతాన్ని అభివృద్ధి చేయాలని ఎంపీ రాములు,జెడ్పీ చైర్ పర్సన్ శాంతకుమారి అన్నారు. కార్యక్రమంలో ఫారెస్ట్ కార్పొరేషన్ చైర్మన్ వంటేరు ప్రతాప్‌రెడ్డి, పీసీసీఎఫ్, హెచ ఓఎఫ్ఎఫ్ ఆర్ఎం దోబ్రియాల్, పీసీసీఎఫ్ కంపా లోకేష్‌జైస్వాల్, ఎఫ్డీసీ వీసీ ఎండీ చంద్రశేఖర్‌రెడ్డి, అమ్రాబాద్ ఫీల్డ్ డైరెక్టర్ క్షితిజ, డీఎఫ్ఓ నాగర్‌కర్నూల్ రోహిత్,బి.విశాల్, వై.శ్రీనివాస్, సర్వేశ్వర్, స్థానిక ప్రజా ప్రతినిధులు, అధికారులు తదితరులు ఉన్నారు. నల్లమల్ల ప్రాంతంలో విస్తరించి ఉన్న అటవిలో వన్యప్రాణులు సంచరిస్తూ ఉంటాయని, అటవిలో దొరికే ఖనిజ సంపదను రక్షించి వన్యప్రాణుల ప్రాణాలను కాపాడేందుకు అడవిలో మరణాయుధాలను నిషేధించామని, మితి మీరి ఎవరైన మరణాయుధాలతో అడవిలోకి వెళ్లి వన్య ప్రాణుల ప్రాణాలకు హాని కలిగిస్తే చర్యలు తప్పవని రాష్ట్ర అటవీ, పర్యావరణ దేవాదాయ శాఖ మంత్రి అల్లోల ఇంద్రకరణ్‌రెడ్డి అన్నారు. శుక్రవారం మున్ననూర్‌లో వనమాలికలో నూతనంగా నిర్మించిన ఆరు కాటేజీలు, 8 సఫారీ వాహనాల ప్రారంభోత్సవానికి అటవీ, పర్యావరణ దేవాదాయ శాఖ మంత్రి అల్లోల ఇంద్రకరణ్‌రెడ్డి, ప్రభుత్వ విఫ్, అచ్చంపేట ఎమ్మెల్యే గువ్వల బాలరాజు, నాగర్‌కర్నూల్ ఎంపీ పోతుగంటి రాములు, జిల్లా జెడ్పీ చైర్మన్ శాంతకుమారి , జిల్లా కలెక్టర్ పి.ఉదయ్‌కుమార్‌లు ముఖ్య అతిథులుగా హాజరై ప్రారంభించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో మంత్రి మాట్లాడుతూ ప్రస్తుత సమాజంలో మొక్కలను పెంచడంలో ప్రజలు నిర్లక్ష్యం వహిస్తున్నారని, రాష్ట్ర ప్రభుత్వం తెలంగాణలో హరితహారం కార్యక్రమాన్ని ప్రారంభించి బాధ్యతగా మొక్కలు నాటించి వృక్షాలుగా తయారు చేసి అడవులను పెంచేందుకు కృషి చేస్తుందని, అడవులు అంతరించిపోతుంటే మానవ మనుగడకు ప్రమాదమని గుర్తించిన రాష్ట్ర ప్రభుత్వం బృహత్తర కార్యక్రమాన్ని ప్రవేశ పెట్టిందని మంత్రి వివరించారు.

## మృతుడి కుటుంబానికి ఆర్థికసాయం



**కల్వకుర్తి, జనవరి20, ప్రభాతవార్త:**కల్వకుర్తిమున్సిపాలిటి పరిధిలోని ఇంద్రనగర్ కాలనీకి చెందిన కొండపల్లి రాములు ఇటీవల మృతి చెందాడు. మృతుని కుటుంబాన్ని శుక్రవారం బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కల్వకుర్తి మాజీ సర్పంచ్ బృంగి ఆనందకుమార్ పరామర్శించి రూ.5వేల సహాయం అందించి మృతుడి కుటుంబానికి అన్ని విధాలుగా అండగా ఉంటానని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో కౌన్సిలర్ చిన్న, మాజీ కౌన్సిలర్ చిత్తారి శ్రీనివాసులు, నాయకులు జమ్ములు, శివరాములు, శ్రీను ఉన్నారు.

## పేదల అపద్బాంధవుడు సుంకిరెడ్డి రాఘవేందర్‌రెడ్డి

**వెల్దండ, జనవరి20, ప్రభాతవార్త:** పేదల అపద్బాంధవుడు సుంకిరెడ్డి రాఘవేందర్‌రెడ్డి అని ఐక్యత ఫౌండేషన్ సభ్యులు కొండలుయాదవ్, రమేష్‌నాయక్, జగన్‌లు అన్నారు. వెల్దండ మండల పరిధిలోని చొక్కన్నపల్లి గ్రామానికి చెందిన జగన్ చిన్న నాటి నుంచి వినికిడి సమస్యతో బాధపడుతున్నాడు. అతని సమస్యను సుంకిరెడ్డి రాఘవేందర్‌రెడ్డి దృష్టికి తీసుకెళ్లడంతో స్పందించిన రాఘవేందర్‌రెడ్డి విద్యార్థి జగన్‌కు రూ.20వేలు విలువ చేసే వినికిడి యంత్రాన్ని శుక్రవారం ఫౌండేషన్ సభ్యులు రమేష్‌నాయక్, కొండలుయాదవ్, జగన్‌లు అందించారు. ఈ కార్యక్రమంలో నాయకులు పుల్లయ్య, ఎర్ర శ్రీను, రమేష్, లక్ష్మయ్య, గ్రామస్తులు తదితరులు ఉన్నారు.

## ఓటమి భయంతోనే బీఆర్ఎస్‌గా మార్పు...

మొదటి పేజీ తరువాయి భాగం...

పార్లమెంట్ కన్వీనర్ దోకూరు పవన్‌కుమార్‌రెడ్డి, ఎగ్గని నర్సింహులు, జిల్లా ఉపాధ్యక్షులు సత్యం, క్రిస్టియానాయక్, కృష్ణవర్ధన్‌రెడ్డి, శ్రీనివాస్‌గౌడ్, గట్టు మల్లేశ్, జిల్లా ప్రధాన కార్యదర్శులు, శ్రీనివాస్‌రెడ్డి, ప్రతాప్‌రెడ్డి, జిల్లా అధికార ప్రతినిధులు సురేందర్‌రెడ్డి, కందూరు రమేశ్, అంజయ్య,జయశ్రీ, దళిత మోర్చా నాయకులు కొండయ్య,ప్రవీణ్‌యాదవ్, కిరణ్‌కుమార్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## వచ్చే ఉగాది నాటికి కళాభారతి ప్రారంభోత్సవానికి సిద్ధం చేయాలి:కలెక్టర్

మొదటి పేజీ తరువాయి భాగం...

నెక్లెస్ రోడ్డు పనులను, ఇతర పనులను తనిఖీ చేశారు. పనులు వేగవంతం చేయాల్సిందిగా ఆయన నీటిపారుల శాఖ ఎస్ఈ చక్రధర్, డిఈ మనోహర్‌ను ఆదేశించారు. మున్సిపల్ కమిషనర్ ప్రదీప్‌కుమార్, రోడ్లు, భవనాల శాఖ డిప్యూటి ఇంజనీర్ సంధ్య, అసిస్టెంట్ ఇంజనీర్ ప్రశాంత్‌రెడ్డి, జాతీయ రహదారుల సంస్థ డిఈ రమేష్, తహసిల్దార్ పార్థసారథి తదితరులు జిల్లా కలెక్టర్ వెంట ఉన్నారు.

## సంచార జాతుల సంక్షేమానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలి

**మహబూబ్‌నగర్ బ్యూరో,జనవరి 20 ప్రభాతవార్త :** విముక్త జాతులు, సంచార జాతుల సంక్షేమానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని విముక్త జాతులు, సంచార జాతుల కేంద్ర సంక్షేమ బోర్డు దక్షిణ భారతదేశ సభ్యులు తురక నరసింహ అన్నారు. శుక్రవారం ఆయన జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని జిల్లా కలెక్టర్ చాంబర్‌లో జిల్లా కలెక్టర్ ఎస్.వెంకట్రావు, ఎస్పీ ఆర్. వెంకటేశ్వర్లుతో కలసి జిల్లా అధికారులతో విముక్త జాతులు, సంచార జాతుల సంక్షేమంపై జిల్లాలో అమలు చేస్తున్న కార్యక్రమాలపై సమావేశం నిర్వహించారు. విద్య ద్వారానే విముక్త జాతులు, సంచార జాతులు అభివృద్ధి చెందుతాని, అందువలన వారికి విద్యను అందించాలని చెప్పారు. సమిష్టి కృషితో కింది జాతులు అభివృద్ధి చెందుతాయని అన్నారు. ఈ సందర్భంగా ఆయన ఆయా శాఖల ద్వారా సంచార జాతులు, విముక్త జాతులకు అందిస్తున్న అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలపై అడిగి తెలుసుకున్నారు. జిల్లా కలెక్టర్ ఎస్.వెంకట్రావు మహబూబ్‌నగర్ జిల్లాలో విముక్త జాతులు,సంచార జాతుల సంక్షేమానికి తీసుకుంటున్న చర్యలపై వివరించారు. జిల్లా ఎస్పీ ఆర్. వెంకటేశ్వర్లు, శాంతి భద్రతలపై వివరించారు. అంతకు ముందు కేంద్ర విముక్త జాతులు, సంచార జాతుల సంక్షేమ బోర్డు సభ్యులు నరసింహకు జిల్లా కలెక్టర్ ఎస్.వెంకట్రావు, జిల్లా ఎస్పీ ఆర్. వెంకటేశ్వర్లు, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ తేజస్ నందలాల్ పవర్, రెవెన్యూ అదనపు కలెక్టర్ కె.సీతారామారావులు పుష్పగుచ్ఛంతో ఘనంగా స్వాగతం పలికారు. సమావేశానికి అదనపు ఎస్పీ రాములు, సంబంధిత జిల్లా అధికారులు హాజరయ్యారు.

## దళితులకు అన్ని విధాలా అండగా టిఆర్ఎస్ ప్రభుత్వం..

**ఉమ్మడి జిల్లా డిసిసిబి డైరెక్టర్ జక్కా రఘునందన్‌రెడ్డి**

**బిజినేపల్లి, జనవరి 20 ప్రభాతవార్త :** ప్రత్యేక రాష్ట్రం ఏర్పడ్డ తర్వాత టిఆర్ఎస్ ప్రభుత్వం దళితుల అభ్యున్నతికోసం అన్నివిధాలా అండగా ఉందని ఉమ్మడి జిల్లా ఈసీఈబి డైరెక్టర్ జక్కరఘునందన్‌రెడ్డి అన్నారు. మండల కేంద్రంలో శుక్రవారం టిఆర్ఎస్ పార్టీ ముఖ్య కార్యకర్తలతో ప్రత్యేక సమావేశం నిర్వహించి మాట్లాడారు.30 ఏళ్లు ఎమ్మెల్యేగా,మంత్రిగా పదవులు అనుభవించిన నాగం జనార్ధన్‌రెడ్డికి ఏనాడు దళితులపై ప్రేమలేదుకానీ అధికార దాహంతో దళితులపై కపట ప్రేమ ప్రదర్శిస్తున్నాడని ఎద్దేవా చేశాడు. నిజంగా దళితులపై ప్రేమ ఉంటే ఎన్నో మంత్రి పదవుల అనుభవించిన నాగం జనార్ధన్‌రెడ్డి వారి అభివృద్ధి కోసం ఎందుకు కృషి చేయలేదని ప్రశ్నించారు. టిఆర్ఎస్ ప్రభుత్వం బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతి కోసం ఎన్నోసంక్షేమ పథకాలు అభివృద్ధి కోసం ఎన్నో సంక్షేమ పథకాలు అభివృద్ధి పథకాలను అమలు చేస్తుంటే ఓర్వలేకనే అసత్య ఆరోపణలకు పాల్పడుతున్నారని అన్నారు. రాజకీయ నిరుద్యోగులు తప్పుడు ప్రచారంతో లబ్ధి పొందేందుకు గ్రామాలకు వస్తారని వారికి తగిన గుణపాఠం చెప్పాలని అన్నారు. కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటి ఛైర్మన్ గంగనమోని కిరణ్, ఎంపిపి శ్రీనివాస్‌గౌడ్, పిఎసిఎస్ ఛైర్మన్ నాయనోళ్ల బాలరాజ్‌గౌడ్, ఎంపిటిసిల సంఘం జిల్లా కన్వీనర్ మంగి విజయ్, మండల రైతు సమితి అధ్యక్షుడు మహేశ్వర్‌రెడ్డి,టిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు పులేందర్‌రెడ్డి,మండల పార్టీ యూత్ ప్రెసిడెంట్ మూడత్ రామునాయక్ పలువురు నాయకులు పాల్గొన్నారు.

# తెలంగాణ సంక్షేమ పథకాలు దేశానికే దిక్సూచి

**● సమగ్ర అభివృద్ధికి అధిక ప్రాధాన్యత : ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్ రెడ్డి**



కళ్యాణలక్ష్మి చెక్కులను పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే



గ్రామంలో డ్రైనేజీ లను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే

**వనపర్తి ప్రతినిధి(పాన్‌గల్),జనవరి 20 ప్రభాతవార్త:** భారతదేశంలోనే తెలంగాణ రాష్ట్ర సమగ్ర అభివృద్ధికి అధిక ప్రాధాన్యతను ఇస్తున్న ఏకైక ప్రభుత్వం టీఆర్ఎస్ ప్రభుత్వమేనని ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్ రెడ్డి అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో పర్యటించారు. పురవీధులలో ఆయన స్థానిక ఎంపీపీ మామిడిపల్లి శ్రీధర్ రెడ్డి, సర్పంచ్ గోపాల్‌రెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు రాము యాదవ్ తో కలిసి విస్తృతంగా కలియతిరిగారు. గ్రామంలో నెలకొన్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు, మండల కేంద్రంలో ముఖ్యంగా విద్యుత్ లైట్లు, డ్రైనేజీలు మిగిలిపోయిన సీసీ రోడ్ల నిర్మాణాలు వెంటనే చేపట్టాల్సిందిగా అధికారులను ఆదేశించారు. ఇటీవల విడుదల చేసిన రూ.20లక్షలతో ప్రస్తు తం నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని గ్రామ సర్పంచ్‌లను ఆదేశించారు. మండలంలో విద్యుత్ సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వం నుండి రూ.70లక్షల నిధులను మంజూరు చేయించామని అందులో గ్రామానికి కూడా కేటాయించినట్లు ఆయన తెలిపారు. అనంతరం ప్రభుత్వం నుండి మంజూరైన 50కళ్యాణలక్ష్మి చెక్కులను రెవెన్యూ శాఖ ఆధ్వర్యంలో రైతు వేదికలో ఏర్పాటు చేసిన పంపిణీ కార్యక్రమంలో ఆయన పాల్గొని లబ్దిదారులకు చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిరుపేద మహిళలకు కళ్యాణలక్ష్మి పథకం ఒక వరం లాంటిదని రాష్ట్రంలోకళ్యాణలక్ష్మి పథకంతో ఎంతో మంది పేదమహిళలు లబ్ది పొందారని అన్నారు. సంక్షేమ పథకాల వల్ల తెలంగాణ రాష్ట్రం దేశానికే దిక్సూచిగా మారిందన్నారు. ఏ రాష్ట్రంలో అమలు కాని పథకాలు తెలంగాణ అమలవుతున్నాయని అన్నారు. పార్టీలకు అతీతంగా సంక్షేమ పథకాలు అందేలా కృషి చేయాలని అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో ఉమ్మడి జిల్లా కోఆర్డినేటర్ వెంకటయ్య నాయుడు, మార్కెట్ యార్డ్ వైస్ చైర్మెన్ సోమనాథ్ నాయక్ తో పాటు మండల అధికారులు ఆయా గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు నాయకులు పాల్గొన్నారు.

## ఇన్సురెన్సు చెక్కును అందించిన మంత్రి



ఇన్సురెన్సు చెక్కును అందిస్తున్న మంత్రి నిరంజన్‌రెడ్డి

**వనపర్తి ప్రతినిధి,జనవరి 20 ప్రభాతవార్త:** వనపర్తి పట్టణంలోని 6వ వార్డు తిరుమల కాలనీకి చెందిన కొమ్ము లక్ష్మీ కి ఇన్సురెన్సు చెక్కును రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి చేతుల మీదుగా అందజేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మెన్ వాకిటి శ్రీధర్, 6వ వార్డు కౌన్సిలర్ కంచె రవి, కౌన్సిలర్లు కాగితాల లక్ష్మీ నారాయణ, బీసిపల్లి యాదవ్, తోట శ్రీను యాదవ్, జానంపేట శీను లు ఉన్నారు.

## మృతురాలి కుటుంబానికి ఆర్థిక సాయం



మృతురాలి కుటుంబాన్ని పరామర్శిస్తున్న బంగారు శృతి

**వెల్దండ, జనవరి20, ప్రభాతవార్త:** వెల్దండ మండల పరిధిలోని చెదురుపల్లి గ్రామానికి చెందిన సిరివెన్నెల ఆసుపత్రి సిబ్బంది నిర్లక్ష్యం వల్ల మృతి చెందారు. విషయం తెలుసుకున్న బీజేపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బంగారు శృతి శుక్రవారం మృతురాలి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాడ సానుభూతిని తెలిపారు. ఎన్‌సీఎస్‌సీ కమీషన్‌తో ఫోన్‌లో మాట్లాడి వివరించి కుటుంబానికి అన్ని విధాలుగా అండగా ఉంటామని భరోసా కల్పించి రూ.5వేల ఆర్థిక సహాయం అందించారు. కార్యక్రమంలో బీజేపీ మండల పార్టీ అధ్యక్షులు వై.విజయేందర్‌రెడ్డి, నాయకులు శ్రీనివాసులు, దువ్వాసి రామస్వామి,శ్రీనివాసాచారి, కొండలు, మల్లేష్, మధుసూదన రెడ్డి,రవికుమార్, వెంకటయ్య,అంతిరెడ్డి,లక్ష్మయ్య,దాసు,శ్రీను ఉన్నారు.

## విద్యార్థులకు వ్యాసరచన పోటీలు

**మహబూబ్‌నగర్ ప్రతినిధి, జనవరి20,ప్రభాతవార్త:** జాతీయ ఓటరు దినోత్సవాన్ని పురస్కరించుకొని కలెక్టర్ ఆదేశాల మేరకు పాఠశాల విద్యార్థులకు వ్యాసరచన,ఉపన్యాస పోటీలు నిర్వహిస్తున్నట్లు డీఈవో రవీందర్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ నెల 23న అసెంబ్లీ నియోజకవర్గాల వారీగా , 24న అసెంబ్లీ నియోజకవర్గాల్లో విజేతలుగా నిలిచిన వారికి జిల్లా స్థాయిలో పోటీలు నిర్వహించనున్నట్లు తెలిపారు. జిల్లా సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయుల ఫోరం పోటీలు నిర్వహించాలని సూచించారు.ఎంఈవోలు, హెచ్‌ఎంలు, స్కూల్ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు తప్పనిసరి పాఠశాలల నుంచి పోటీలకు పంపాలని ఆదేశించారు. వివరాలకు 8555912632, 9441302084 నెంబర్లను సంప్రదించాలని కోరారు.

## దేవాలయాల నిర్మాణాలకు ముమ్మరంగా విరాళాల సేకరణ

**దేవరకద్ర,జనవరి 20 ప్రభాతవార్త:** దేవరకద్రలోని కురుమవాడలో శుక్రవారం దేవాలయాల నిర్మాణాలకు ముమ్మరంగా విరాళాలను సేకరించారు. గత కొన్ని రోజులుగా స్థానిక శ్రీ ఈశ్వరవీరప్పయ్యస్వామి దేవస్థానం,శివాలయంల శిఖరములు,పునర్నిర్మాణాల మరమ్మతుల కోసం పట్టణంలో విరాళాలు సేకరిస్తున్నారు. అందులో భాగంగానే ఈ విరాళాలను కురుమవాడలో సేరించారు. ఈ సందర్భంగా కురుమవాడలోని చాలామంది విరాళాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామపెద్దలు,దేవస్థానం చైర్మెన్,కమిటీ సభ్యులు, యవకులు, పురోహితులు తదితరులు అధికసంఖ్యలో పాల్గొన్నారు.

## కంటి వెలుగు శిబిరాన్ని ఆకస్మిక తనిఖీ చేసిన డిప్యూటీ డీఎంహెచ్‌ఓ

**వీపనగండ్ల,జనవరి 20 ప్రభాతవార్త:** వీపనగండ్ల మండల కేంద్రంలోని గోవర్ధనగిరి గ్రామంలో జరుగుతున్న కంటి వెలుగు కార్యక్రమాన్ని డిప్యూటీ డీఎంహెచ్‌ఓ శ్రీనివాసులు ఆకస్మాత్తుగా తనిఖీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓకతలప్ప,డా.వంశీకృష్ణ,డా.రాజశేఖర్, డా.కరుణ, సూపర్‌వైజర్లు, ఏఎన్‌ఎమ్‌లు, ఆశవర్కర్లు, ఆసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు.

## నిరుపేద యువకుడు గ్రూప్1 మెయిన్స్‌కు అర్హత

**బిజినేపల్లి,జనవరి 20 ప్రభాతవార్త:** వ్యవసాయ కూలీచేసి పొట్ట పోసుకునే నిరుపేద కుటుంబంలో పుట్టిన అతినారపు ప్రవీణ్ అనే యువకుడు గ్రూప్ 1 ప్రిలిమ్స్‌లో ఉత్తమ ప్రతిభ కనబరిచి మెయిన్స్‌కు అర్హత సాధించాడు. మండలంలోని గుడ్లనర్వ గ్రామానికి చెందిన అతినారపు ప్రవీణ్ ఈ మధ్య తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం టిఎస్‌పిఎస్‌సి ద్వారా ఉద్యోగ నియామక ఉత్తర్వులు జారీ చేసి నిర్వహించిన గ్రూప్ 1 ప్రిలిమ్స్ అర్హత పరీక్ష రాశాడు. ఇటీవల టీఎస్పీఎస్సీ ప్రకటించిన ఫలితాలలో మెయిన్స్‌కు అర్హత సాధించినట్లు యువకుడు శుక్రవారం తెలిపారు. ఆర్థిక పరిస్థితి అంతంత మాత్రంగా ఉండడంతో తల్లిదండ్రులు సంజీవ, పార్వతమ్మలు తమ పిల్లలను పదవ తరగతి వరకు చదివించారు. ప్రభుత్వ పాఠశాలలో విద్యనభ్యసించి గ్రూప్1 ఉద్యోగ నియామక పరీక్షల్లో అర్హత సాధించడం పలువురికి స్ఫూర్తిదాయకమని అధ్యాపకులు, గ్రామ మాజీ సర్పంచ్ మల్లికార్జున్, గ్రామస్తులు అభినందించారు. మెయిన్స్‌లో కూడా మంచి ప్రతిభ కనబర్చి డిప్యూటి కలెక్టర్ ఉద్యోగం సంపాదించాలని ఆశాభావం వ్యక్తం చేశారు.

## దళిత గిరిజన ఆత్మగౌరవ సభను విజయవంతం చేయాలి

**బిజినేపల్లి,జనవరి 20 ప్రభాతవార్త:** దళిత గిరిజన కాంగ్రెస్ నాయకులపై టిఆర్ఎస్ గుండాల దాడికి నిరసనగా ఈనెల 22న తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న దళిత గిరిజన ఆత్మగౌరవ సభను ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని శుక్రవారం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కూచుకుళ్ల సుహాసన్‌రెడ్డి కోరారు. మండల కేంద్రంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు డా. చిక్కుడు వంశీకృష్ణ, మాజీ మంత్రి నాగం జనార్ధన్‌రెడ్డిల ఆధ్వర్యంలో నిర్వహించే దళిత గిరిజన ఆత్మగౌరవ సభకు ముఖ్య అతిథులుగా ఏఐసిసి ప్రధాన కార్యదర్శి మాణిక్యం త్రివారి, టిపిసిసి అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి, సీఎల్పీ నాయకుడు మల్లు భట్టివిక్రమార్క, టిపిసిసి ఉపాధ్యక్షుడు మల్లురవిలు పాల్గొంటారని తెలిపారు. కావున దళిత గిరిజన ఆత్మగౌరవ సభకు ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా నుండి కాంగ్రెస్ పార్టీ నాయకులు, యూత్ కాంగ్రెస్ నాయకులు, ఎన్ఎస్‌యుఐ, ఎస్సీ, ఎస్టీ, బిసి, మైనార్టీ, కిసాన్‌సెల్, కాంగ్రెస్ పార్టీ అనుబంధ సంఘాల నాయకులు, ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

## జమ్ములమ్మ అమ్మవారిని దర్శించుకున్న కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు

**గద్వాల టౌన్,జనవరి 20 ప్రభాతవార్త:** గద్వాల జిల్లా కేంద్రంలో నడిగడ్డ ఇలవేల్పు అయిన శ్రీశ్రీశ్రీ జమ్ములమ్మ అమ్మవారిని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు వీరబాబు దర్శించుకుని అమ్మవారి ఆశీస్సులు పొందడం జరిగింది. అనంతరం ఆలయ చైర్మన్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు వీరబాబును శాలువాతో ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో శ్రీకాంత్, రమేష్, జావిద్, కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## మృతుని కుటుంబానికి పరామర్శ

**కొత్తకోట,జనవరి 20 ప్రభాతవార్త:** మండల కేంద్రంలోని బీఆర్ఎస్ నేత మ.ఈద్‌ఖాన్ కుమారుడు ఇమ్రాన్‌ఖాన్ ఆకస్మికంగా శుక్రవారం మృతి చెందాడు. విషయం తెలుసుకున్న మాజీ జడ్పీటీసీ విశ్వేశ్వర్, కౌన్సిలర్లు ఖాజామైనుద్దీన్, రామ్మోహన్ రెడ్డి, తిరుపతయ్య, కొండారెడ్డి,రవీందర్ రెడ్డి లు పూలమాల వేసి నివాళి అర్పించారు. అదే వార్డులో బాలకృష్ణా రెడ్డి మృతి చెందడంతో ఆయన పార్థివదేహానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. ఆయన వెంటకోఆప్షన్ సభ్యులు వహిద్, వసీం, చాంద్‌పాష, మాధవ రెడ్డి ఉన్నారు.

## ఎమ్మెల్యేకు ఆహ్వాన పత్రిక అందజేసిన ఆలయ కమిటీ చైర్మన్, ఈఓ

**గద్వాల టౌన్,జనవరి 20 ప్రభాతవార్త:** గద్వాల జిల్లా కేంద్రంలో ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్‌రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి త్వరలోనే జరగబోయే శ్రీశ్రీశ్రీ జమ్ములమ్మ పరశురాముడు దేవస్థానం బ్రహ్మోత్సవాలు (జాతర)కు సంబంధించిన ఆహ్వాన పత్రికను అందజేసి ఆహ్వానించడం జరిగింది. కార్యక్రమంలో ఆలయ కమిటి చైర్మన్ సతీష్‌కుమార్, ఆలయ కమిటి డైరెక్టర్ అభిలాష్, ఈఓ కవిత, బిఆర్ఎస్ పార్టీ నాయకులు ఓంప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.



## సర్వసభ్య సమావేశాన్ని బహిష్కరించిన సర్పంచులు



దేవరకద్రలో సర్వసభ్యసమావేశాన్ని బహిష్కరించిన సర్పంచులు

**దేవరకద్ర,జనవరి 20 ప్రభాతవార్త:** దేవరకద్రలో శుక్రవారం జరిగిన మండల సర్వసభ్య సమావేశాన్ని మండలంలోని ఆయా గ్రమాలకు చెందిన కొంతమంది గ్రామ పంచాయతీల సర్పంచులు భహిష్కరించారు. గ్రామ పంచాయతీల సర్పంచుల సమస్యలు పరిష్కారం కానందుకు నిరసనగా ఈ విధంగా వారంతా మాకుమ్మడిగా సర్వసభ్యసమావేశాన్ని సర్పంచులు భహిష్కరించారు. ఈ సందర్భంగా మండల సర్పంచుల సంఘం అధ్యక్షుడు,ఇస్రంపల్లి సర్పంచ్ సకిలాల శివరాజ్ మాట్లాడుతూ గ్రామ పంచాయతీ అకౌంట్ల ఫ్రీజింగ్‌ను వెంటనే ఎత్తి వేయాలని ఆయన డిమాండ్ చేశారు. అలాగే డిజిటల్‌కీ ద్వార రాష్ట్ర ప్రభుత్వం 15వ ఆర్థిక సంఘం విడుదల చేసిన గ్రాంట్స్‌ను వెంటనే గ్రామ పంచాయతీ అకౌంట్లలలో జమ చేయాలన్నారు. ట్రాక్టర్ కిస్తులను ప్రభుత్వమే ప్రతి నెల చెల్లించాలన్నారు. పెండింగ్‌లో ఉన్న నిధులను వెంటనే విడుదల చేయాలన్నారు. స్మశాన వాటికల నిర్మాణంలో ఉన్న పనుల పెండింగ్ నిధులను విడుదల చేయాలన్నారు. కొత్త గ్రామపంచాయతీలకు ప్రత్యేకంగా రూ.30లక్షల గ్రాంట్స్‌లను ఇవ్వాలన్నారు. గ్రామాలలో మిగిలిఉన్న బీటీ రోడ్లను వెంటనే పూర్తి చేయాలన్నారు.కంటి వెలుగు కార్యక్రమానికికావలసిన వ్యయ ప్రయాసలను ప్రభుత్వమే భరించాలన్నారు.గ్రామాలలో మిగిలిఉన్న పనుల బిల్లులను వెంటనే విడుదల చేయాలన్నారు.గ్రామంలో ఉన్న వీది దీపాలకు సంబందించి విధ్యుత్ చార్జీలను కూడ ప్రభుత్వమే భరించాలన్నారు. ఈ సమస్యలన్ని పరిష్కారం కానందుకే మండల సర్వసభ్యసమావేశాన్ని సర్పంచులు భహిష్కరించడంజరిగిందని శివరాజ్ తెలిపారు. ఈ కార్యక్రమంలోమండలంలోని ఆయాగ్రామాలకుచెందిన సర్పంచులు పాల్గొన్నారు.

## మాజీ మంత్రి చిన్నారెడ్డిని క్రమశిక్షణ సంఘం చైర్మన్‌గా తొలగించాలి

**● వనపర్తి సీనియర్ కాంగ్రెస్ నాయకుల డిమాండ్**



హైదరాబాదలో కాంగ్రెస్ నాయకులను కలిసి చిన్నారెడ్డిపై ఫిర్యాదు చేస్తున్న వనపర్తి సీనియర్ కాంగ్రెస్ నాయకులు

**వనపర్తి టౌన్,జనవరి 20 ప్రభాతవార్త:** గాంధీ భవన్‌లో అచల భారత కాంగ్రెస్ పార్టీ జనరల్ సెక్రటరీ ఆల్ ఇండియా క్రమ శిక్షణ కమిటీ మెంబర్ తారీకు అన్వనర్‌ని తెలంగాణ రాష్ట్ర వ్యవహారాల సెక్రటరీ నవీన్ జావేద్,పొలిటికల్ అఫైర్స్ మెంబర్ మాజీ పార్లమెంట్ సభ్యులు మాజీ పీసీసీ అధ్యక్షుడు వి.హనుమంతురావు, సీనియర్ ఉపాధ్యక్షులు పొలిటికల్ అఫైర్స్ మెంబర్ షబ్బీర్ అలీ లను వనపర్తి జిల్లా కాంగ్రెస్ నాయకులు కలిసి మాజీ మంత్రి చిన్నారెడ్డి పై ఫిర్యాదు చేశారు. గత కొద్ది కాలంగా కాంగ్రెస్ బచావో చిన్నారెడ్డి హఠావో కార్యక్రమం తీసుకున్న కాంగ్రెస్ సీనియర్ నాయకులు ఢిల్లీ నుండి వచ్చిన ఏఐసీసీ అధినాయకులకు వనపర్తిలో కాంగ్రెస్‌పార్టీని బతికించాలని కాంగ్రెస్ పార్టీ బతకాలంటే చిన్నారెడిని తప్పించాలని అలాగే క్రమశిక్షణ సంఘం అధ్యక్షులు అవు తాడని బీసీ లను సస్పెండ్ చేస్తూ బీసీల వ్యతిరేకంగా మారిన చిన్నారెడ్డిని క్రమశిక్షణ సంఘం చైర్మెన్‌గా తొలగించాలని శుక్రవారం వనపర్తి నుండి కాంగ్రెస్ మాజీ జిల్లా అధ్యక్షులు శంకర్‌ప్రసాద్, మాజీ పీసీసీ సభ్యులు శ్రీనివాస్‌గౌడ్, మాజీ కౌన్సిలర్ సతీష్ యాదవ్, మాజీ జిల్లా మహిళా అధ్యక్షురాలు ధనలక్ష్మీ, మాజీ యూత్ కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు నందిమల్ల చంద్రమౌళి, గోపాల్‌పేట జడ్పీటీసీ అభ్యర్థి మురళి గౌడ్, శేఖర్, శ్రీనివాసులు తదితరులు కలిసి తగిన ఆధారాలతో ఫైలు తయారు చేసి అందరికి ఫిర్యాదు చేయడం జరిగింది.

## పశువులకు నట్టల నివారణ మందుల పంపిణీ



**గండీడ్,జనవరి 20 ప్రభాతవార్త:** పశువుల యజమానులు తమ పశువులకు నట్టల నివారణ మందులను వేయించాలని జడ్పీటిసి శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని కొమ్మిరెడ్డిపల్లి గ్రామంలో నట్టల నివారణ మందులను వేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా జడ్పీటిసి మాట్లాడుతూ పశువుల యజమానులు తప్పకుండా నట్టల నివారణ మందులను వేయించాలన్నారు. అనంతరం నట్టల నివారణ మందుల పంపిణీ కార్యక్రమ పోస్టులను విడుదల చేశారు. శిబిరంలో 39 పశువులకు గర్భగోష చికిత్సలు, 45 దూడలకు నట్టల నివారణ మందులు, 300ల గొర్రెలకు చికిత్స చేయడం జరిగింది. కార్యక్రమంలో గ్రామసర్పంచ్ ప్రభాకర్‌రెడ్డి,ఉపసర్పంచ్ జ్యోతి, రాజు,ఎంపిటిసి రాధా ఆంజనేయులు, పిఏసిఎస్ డైరెక్టర్ జంగళ్ల వెంకటయ్య, వెటర్నరీ డా. జి.రాంప్రసాద్,సిబ్బంది సమీర్, మంగమ్మ, జయంతి,మల్లయ్య, గోపాల్, భామలనిరంజన్, లింగం,తిరుపతయ్య, రైతులు పాల్గొన్నారు.

## కొనసాగుతున్న కంటి వెలుగు



కంటి వెలుగులో వైద్య పరీక్షలు నిర్వహిస్తున్న దృశ్యం

**వంగూరు, జనవరి 20, ప్రభాతవార్త:** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కంటి వెలుగు కార్యక్రమం 2వ రోజు వంగూరు మండల కేంద్రంలో డీపీఓ కృష్ణకుమార్, కంటి వైద్యులు బావండ్ల వెంకటేష్‌లు సందర్శించారు. గ్రామంలో ఉన్న 18 సంవత్సరాలు పైబడిన వారందరిని అంధత్వ నివారణను తొలగించేందుకు రాష్ట్ర ప్రభుత్వం కంటి అద్దాలను అందించి అంధత్వాన్ని నివారించేందుకు కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రవేశ పెట్టి మారుమూల ప్రాంతాల్లో సైతం ప్రభుత్వ ఫలాలను అందించేందుకు కృషి చేస్తున్నారన్నారు. కార్యక్రమంలో ఎంపీఓ లక్ష్మణ్, సీహెచ్‌ఓ సుధాకర్, వైద్య సిబ్బంది నటరాజు, ఎఎన్‌ఎంలు చంద్రకళ, వెంకటమ్మ, ఆశా వర్కర్లు తదితరులు ఉన్నారు.

## బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం



**బిజినేపల్లి,జనవరి 20 ప్రభాతవార్త:** మండలంలోని గౌరారం గ్రామంలో రెండు రోజుల క్రితం అనారోగ్యంతో మరణించిన చింతకాయల రాములమ్మ కుటుంబ సభ్యులను శుక్రవారం వ్యవసాయ మార్కెట్ కమిటి చైర్మన్ గంగనమోని కిరణ్ పరామర్శించి రూ.10వేల ఆర్థికసాయం అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రాములమ్మ కుటుంబ సభ్యులకు అన్నివిధాలా ఉండగా ఉంటానని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో గ్రామపార్టీ నాయకులు శ్రీశైలం ముదిరాజ్,వజీర్, మహేష్, పరశురాములుగౌడ్,దశరథనాయక్‌నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

## కోయిల్‌సాగర్‌లో 28.1 ఫీట్లకు తగ్గిన నీటిమట్టం

**దేవరకద్ర,జనవరి 20 ప్రభాతవార్త:** జిల్లాలోని భారీ నీటిపారుదల ప్రాజెక్టు కోయిల్‌సాగర్‌లో శుక్రవారం నీటిమట్టం 28.1 ఫీట్లకు తగ్గింది. ప్రాజెక్టు నుండి గత కొన్ని రోజులుగా ఆయకట్టుకు నీటిని వదులుతుండటంలో ప్రాజెక్టులో నీటిమట్టం క్రమేపి తగ్గుముఖ ం పడుతుంది. కోయిల్‌సాగర్‌ప్రాజెక్టు పూర్తి నీటి నిల్వ స్థోమత 32.5 ఫీట్లు. ప్రస్తుతం ప్రాజెక్టులో నీరు 28.1 ఫీట్లకు వచ్చి చేరింది. ఇదిఇలా ఉండగా ప్రాజెక్టు నుండి కేవలం ఎడమ కాలువద్వారా మాత్రమే ఆయకట్టుకు నీటివిడుదల చేస్తున్నారు.

## బిఆర్ఎస్ క్యాలెండర్ ఆవిష్కరణ

**గండీడ్,జనవరి 20 ప్రభాతవార్త:** భారత రాష్ట్ర సమితి క్యాలెండర్ ఆవిష్కరణ పరిగి ఎమ్మెల్యే కొప్పుల మహేశ్వర్‌రెడ్డి చేతుల మీదుగా వెన్నచెడ్ గ్రామ బిఆర్ఎస్ భారీ రాష్ట్ర సమితి క్యాలెండర్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో శ్రీనివాస్‌రెడ్డి, జడ్పీటిసి గండీడ్ మండలం, పెంట్యానాయక్, బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు గండీడ్ మండలం, గోపాల్‌రెడ్డి, చెన్నారెడ్డి, శ్రీనివాస్‌సర్పంచ్ కొండాపూర్,గోపాల్ రైతు సమన్వయ సమితి అధ్యక్షులు గండీడ్ మండలం, ఇ. వెంకట్‌రెడ్డి, ఎం. నర్సింలు, మాణిక్యం, బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు వెన్నచెడ్, కామి వెంకట్ రాములు, జాంగిరి బాలరాజ్, లక్కగాళ్ల గోవింద్,గుర్రాల చెన్నయ్య,రాముదొడ్డే,దొడ్డే అశోక్,కామి రాములు, మేకల సాయిలు, జాంగిరి బాలకిష్టయ్య, బజార్ల రాములు, డి. కేశవులు, ఎల్.నర్సింలు, ఎన్.బసప్ప, ఎం.వెంకటేష్, ఆర్.వెంకట్ రాములు తదితరులు పాల్గొన్నారు.

## అమ్మాయిలకు కేరళ విధానం అమలు చేయాలి

**వనపర్తి టౌన్,జనవరి 20 ప్రభాతవార్త:** ప్రభుత్వ ఉన్నత విద్యాలయల్లో చదివే విద్యార్థినిలందరికి పీరియడ్స్, మెటర్నిటీ సెలవులు ఇచ్చేందుకు తాజాగా కేరళ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకున్నదని ఆ విధానం తెలంగాణ రాష్ట్రంలోనూ ప్రవేశపెట్టాలని భారత జాతీయ మహిళా సమాఖ్య జిల్లా అధ్యక్షురాలు కేతెపల్లి మాజీ సర్పంచ్ పి.కళావతమ్మ డిమాండ్ చేశారు. శుక్రవారం వనపర్తి లో తన స్వగృహంలో విలేకరులతో మాటాడారు. పీరియడ్స్ సమయంలో ఇబ్బందుల దృష్టితో కేరళ రాష్ట్రంలో ఒక కొచిన్ యూనివర్సిటీ దేశంలో తొలిసారిగా అమ్మాయిలకు నెలసరి (పీరియడ్స్)కి సెలవుల విధానం అమలులోకి తెచ్చిందన్నారు. సెలవుల ప్రకారం పరీక్షలకు నిర్ణిత హాజరు శాతానికి కొంత మినహాయింపు ఇచ్చారన్నారు. ఇదే స్ఫూర్తితో అన్నింటికి దీఇకన వర్తింపజేస్తూ తాజాగా ప్రభుత్వం నిర్ణయం తీసుకొందని ఆమెప్రశంసించారు. తెలంగాణ రాష్ట్రంలోనూ ప్రవేశపెట్టిఅమ్మాయిలకు వెసులుబాటుకల్పించాలన్నారు. మహిళా సమాఖ్యజిల్లా ఉపాధ్యక్షురాలుజయ, పట్టణ నాయకులు జయమ్మ పాల్గొన్నారు.

## నాగర్‌కర్నూల్ జిల్లా వాలీబాల్ పురుషుల జట్టు ఎంపిక

**నాగర్‌కర్నూల్ ప్రతినిధి, జనవరి 20, ప్రభాతవార్త:** నాగర్‌కర్నూల్ జిల్లా కేంద్రంలోని జిల్లా పరిషత్ క్రీడా మైదానంలో సీనియర్ పురుషుల వాలీబాల్ జట్టు ఎంపికలు నిర్వహించారు. ఈ ఎంపికలకు కొల్లాపూర్, అచ్చంపేట, కల్వకుర్తి, నాగర్‌కర్నూల్ నియోజకవర్గాల నుంచి దాదాపు 100 మంది క్రీడాకారులు పాల్గొన్నారు. ఈ ఎంపికలకు ముఖ్య అతిథిగా నాగర్‌కర్నూల్ జిల్లా వాలీబాల్ అసోసియేషన్ అధ్యక్షులు వంకేశ్వరం నిరంజన్ పాల్గొని క్రీడాకారులను పరిచయం చేసుకొని అనంతరం క్రీడాకారులనుద్దేశించి మాట్లాడుతూ క్రీడల ద్వారా మంచి అలవాట్లు, శారీరక ధార్యుడం మంచి ఆరోగ్యం వస్తుందని, ఎంపికలో మంచి ప్రతిభ కనబరిచి నాగర్‌కర్నూల్ జిల్లాకు మంచి పేరు తీసుకొని రావాలన్నారు.అనంతరం వాలీబాల్ పురుషుల జట్టును ఎంపిక చేశారు. కార్యక్రమంలో వాలీబాల్ అసోసియేషన్ జిల్లా ఉపాధ్యక్షులు ఇన్‌చార్జి ఎఫ్‌జీఎఫ్ సెక్రటరి ప్రసాద్‌గౌడ్, సత్యనారాయణ, నరేందర్‌నాయక్, జిల్లా సంయుక్త కార్యదర్శి బాలసుబ్రహ్మణ్యం, వెంకటేష్, జిల్లా వాలీబాల్ అసోసియేషన్ సభ్యులు తదితరులు ఉన్నారు.

## బాధిత కుటుంబాలను పరామర్శించిన రాష్ట్ర యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు



విద్యుత్ ఘాతకానికి గురైన నరేష్ ను పరామర్శిస్తున్న శివసేనారెడ్డి

**శ్రీరంగాపురం,జనవరి 20 ప్రభాతవార్త:** మండల పరిధిలోని నాగరాల గ్రామానికి చెందిన తెలుగు నరేష్ తండ్రి నరసింహ కు నాలుగు నెలల క్రితం విద్యుత్ ఘాతంతో తీవ్ర గాయాలయ్యాయి. విషయం తెలుసుకున్న కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర యూత్ అధ్యక్షులు శివసేనా రెడ్డి పరామర్శించారు. శుక్రవారం బాదిత కుటుంబాన్ని పరామర్శించి, బాదితుడికి అన్ని విధాలూ తోడుంటామని హామీ ఇచ్చారు. మెరుగైన వైద్య ఖర్చుల కోసం కొంత ఆర్థిక సహాయంచేశారు. అనంతరం గ్రామానికి చెందిన పార్టీ కార్యకర్త మహేష్ సోదరుడు వెంకటయ్య గతవారం కిందట మృతి చెందగా వారి కుటుంబ సభ్యులను కలిసి పరామర్శించారు. గ్రామ యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు అశోక్ అనారోగ్యంతో ఉండగా ఆయనను పరామర్శించారు. కార్యకర్తలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తిన తాను తోడుంటానని హామీ ఇవ్వడం జరిగింది.ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు శ్రీహరి రాజు, జిల్లా యూత్ వర్కింగ్ ప్రెసిడెంట్ పాండు సాగర్, కాంగ్రెస్ యూత్ నాయకులు ఆవులరమేష్, చిన్నగౌడ్,చందు,నవీన్, శివ కుమార్, యుగంధర్ రెడ్డి, కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## దళిత, గిరిజన సభను విజయవంతం చేయండి



సమావేశంలో మాట్లాడుతున్న కాంగ్రెస్ మండల అధ్యక్షుడు రాములు యాదవ్

**శ్రీరంగాపురం,జనవరి 20 ప్రభాతవార్త:** శ్రీరంగనాథ స్వామి ఆలయంలో శుక్రవారం మండల కాంగ్రెస్ కమిటీ సమావేశ మై ప్రత్యేక పూజలు నిర్వహించడం జరిగింది. మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు మాట్లాడుతూ ఈ ఆదివారం నాగర్‌కర్నూల్ జిల్లా బుద్దారంలో జరగబోయే దళిత, గిరిజన ఆత్మగౌరవ దండోరా సభ విజయవంతం చేయాలని కోరారు. తెలంగాణ రాష్ట్ర ఏఐసీసీ, టీపీసీసీ ఆధ్వర్యంలో ఈ సభ నిర్వహించడం జరుగుతుందని దీనికి ముఖ్య అతిథిగా తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ వ్యవహారాల ఇంచార్జి మాణిక్యం ఠాకే, టీపీసీసీ అధ్యక్షులు రేవంత్ రెడ్డి, సీఎల్పీ నేత భట్టి విక్రమార్క, టీపీసీసీ ఉపాధ్యక్షులు మల్లురవి, ఏఐసీసీ కార్యదర్శి మాజీ మంత్రి రాష్ట్ర క్రమశిక్షణ కమిటీ అధ్యక్షులు జి.చిన్నారెడ్డి హాజరవుతారని తెలిపారు. ఈ కార్యక్రమానికి కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునివ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షు రాములు యాదవ్, కంబలాపురం ఎంపీటీసీ ఎల్లస్వామి, కాంగ్రెస్ పార్టీ నాయకులు రాముడు, ఆశన్న,సూక్యనాయక్, గోవింద్, మద్దిలేటి, సొప్పరి రమేష్, పురుషోత్తం యాదవ్, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా వాసవిమాత పల్లకిసేవ

**దేవరకద్ర,జనవరి 20 ప్రభాతవార్త:** దేవరకద్రలోని శ్రీ వాసవి కన్యకాంపరమేశ్వరి అమ్మవారి దేవస్థానంలో శుక్రవారం అమ్మవారి పల్లకిసేవ కార్యక్రమాన్ని అత్యంత ఘనంగా నిర్వహించారు. ప్రతి శుక్రవారం అమ్మవారి పల్లకిసేవ కార్యక్రమాన్ని నిర్వహిస్తారు. అందులో భాగంగానే ఈ పవిత్ర కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా అమ్మవారిని పల్లకిలో తీసుకొని దేవస్థానం చుట్టూ ప్రదిక్షణలు నిర్వహించారు. పురోహితుల వేధ మంత్రాలు,భక్తులు హరినామశ్చరణల మద్య ఈ సేవ ముందుకు కదిలింది. అనంతరం అమ్మవారి సన్నిధిలో అర్చకుడు హరిశంకరశర్మ అధ్వర్యంలో ప్రత్యేక అభిషేకాలు,అర్చనలు తదతర పూజలు నిర్వహించారు. వాసవిమాత అమ్మవారు అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు.

**ఘనంగా కుంకుమార్చన:** దేవస్థానంలో శ్రీ చక్రాలతో అమ్మవారికి కుంకుమార్చన పూజా కార్యక్రమాన్ని నిర్వహించారు. అలితా సహస్రనామ పారాయణం కార్యక్రమాన్ని కూడ నిర్వహించారు. మహామంగళ హారతి, ప్రసాదవితరణ తదితర కార్యక్రమాలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం చైర్మెన్ కల్వ కన్నయ్యశెట్టి, మహిళాసంఘం అధ్యక్షురాలు గుద్దేటి మంజుల రాణి,జిల్లా యువజన సంఘం కార్యదర్శి దోమ హరికాంత్‌లతో పాటుస్థానిక ఆర్యవైశ్యులు అధికసంఖ్యలో పాల్గొన్నారు.

## దేవరకద్ర వ్యవసాయ మార్కెట్‌ధరలు

### -రూ.7011 ధర పలికిన కింటాల్ కందులు

**దేవరకద్ర,జనవరి 20 ప్రభాతవార్త:** దేవరకద్ర వ్యవసాయ మార్కెట్ యార్డుకు శుక్రవారం 8 కింటాళ్ళ కందులను రైతులు విక్రయానికి తీసుకవచ్చారు. అయితే కింటాల్ కందులకు అత్యధికంగా రూ.7011 ధర పలికింది. అలాగే అతి తక్కువగా రూ.6900 ధర పలికినట్లు మార్కెట్ అధికారులు తెలిపారు.

## ప్రమోషన్లలో అడిక్వెసీని తొలగించాలి

- టీజీయూఎస్ రాష్ట్ర అధ్యక్షుడు గోవింద్‌నాయక్



**మహబూబ్‌నగర్ ప్రతినిధి, జనవరి20,ప్రభాతవార్త:** ప్రభుత్వం త్వరలో చేపట్టబోయే ప్రమోషన్లలో అడిక్వెసీని తొలగించాలని టీజీయూఎస్ రాష్ట్ర అధ్యక్షుడు గోవింద్‌నాయక్ డిమాండ్ చేశారు. తెలంగాణ గిరిజన ఉపాధ్యాయ సంఘం ఆధ్వర్యంలో మహబూబ్‌నగర్‌లోని ఆర్‌వీఎం కార్యాలయంలో శుక్రవారం రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ అడిక్వెసీతో సంబంధం లేకుండా పదోన్నతుల్లో రూల్ ఆఫ్ రిజర్వేషన్ పాటించాలని, పదోన్నతులు అన్ని సామాజిక కలుపుకోని, అర్హుల జాబితాను ప్రకటించాలని, తర్వాత రిజర్వేషన్లు పదోన్నతులు పొందుతున్న జాబితా ప్రచురించాలని డిమాండ్ చేశారు. ఎస్టీ అభ్యర్థులకు 10శాతం రిజర్వేషన్ అమలయ్యేలా చూడాలని, అన్ని జిల్లాల్లో రోస్టర్ పాయింట్ మొదటి నుంచి ప్రారంభించాలని, 40శాతం పీహెచ్‌సీ ఉన్న అభ్యర్థులకు రిజర్వేషన్లలో అవకాశం కల్పించాలని, జీవో 317 బాధితులకు న్యాయం చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. సమావేశంలో సంఘం జిల్లా అధ్యక్షుడు ధారాసింగ్, ప్రధాన కార్యదర్శి హీరాలాల్‌రాథోడ్, రాష్ట్ర నాయకులు నార్యానాయక్,కృష్ణానాయక్ వివిధ మండలాల అధ్యక్ష, కార్యదర్శులు పాల్గొన్నారు.

## గణతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించాలి

- నాగర్‌కర్నూల్ అదనపు కలెక్టర్ ఎస్.మోతిలాల్



**నాగర్‌కర్నూల్ ప్రతినిధి, జనవరి 20, ప్రభాతవార్త:** 74వ భారత గణతంత్ర దినోత్సవ వేడుకలను పండుగ వాతావరణంలో అత్యంత ఘనంగా నిర్వహించి విజయవంతం చేయాలని నాగర్‌కర్నూల్ అదనపు కలెక్టర్ ఎస్.మోతిలాల్ జిల్లా అధికారులను ఆదేశించారు. శుక్రవారం సాయంత్రం కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో ఈ నెల 26న స్థానిక పోలీస్ గ్రౌండ్‌లో నిర్వహించే 74వ భారత గణతంత్ర దినోత్సవ వేడుకల ఏర్పాట్లపై వివిధ శాఖల జిల్లా స్థాయి అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగాఅదనపు కలెక్టర్ ఎస్.మోతిలాల్ మాట్లాడుతూ జిల్లాలో గత యేడాది ఆగస్టు 15న నిర్వహించిన స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను అధికారులందరు సమన్వయంతో బాగా నిర్వహించారని, ఈ సారి కూడా గణతంత్ర దినోత్సవ వేడుకలను అత్యంత ఘనంగా నిర్వహించేందుకు బాధ్యతాయుతంగా కృషి చేయాలన్నారు. వేడుకల్లో అధికారులకు కేటాయించినవిధులు పక్కగానిర్వహించి నిర్వహించి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలన్నారు. కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా అధికారులు చంద్రశేఖం`రావు, నర్సింగరావు, గోవిందరాజులు,జీవి.రమేష్, సీతారాం, కృష్ణ,పత్యనాయక్,ఉషారాంలాల్, మోహన్‌బాబు, మున్సిపల్ కమీషనర్‌జయంత్‌కుమార్‌రెడ్డి, ఆర్డీఓ నాగలక్ష్మి, తహసీల్దార్ భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

## పెండింగ్‌లో ఉన్న ఆస్థి పన్నులను సకాలంలో వసూలు చేయాలి

- వనపర్తి జిల్లా అదనపు కలెక్టర్ ఆశీశ్ సంగ్వాన్



**పెబ్బేరు, జనవరి 20 ప్రభాతవార్త:** వనపర్తి మున్సిపాలిటీ పరిధిలోని ఆస్థిపన్ను, రోడ్ల విస్తరణ, పారిశుద్య, హరితహారం కార్యక్రమాల పనులలో పురోగతి సాధించాలని మున్సిపల్ అధికారులకు జిల్లా అదనపు కలెక్టర్ ఆశీశ్ సంగ్వాన్ అధికారులను ఆదేశించారు. శుక్రవారం పెబ్బేరు మున్సిపాలిటీ సమావేశ మందిరంలో ఆస్థిపన్ను, రోడ్ల విస్తరణ, పారిశుద్యం, హరితహారం, నర్సరీల పెంపకం తదితర అంశాలపై మున్సిపల్ అధికారులతో ఆయన సమీక్ష సమావేశం నిర్వహించారు. పెబ్బేరు మున్సిపాలిటీ పరిధిలో పెండింగ్ లో ఉన్న పన్నులను సకాలంలో వసూలు చేయాలని ఆస్థి పన్ను తదితర మున్సిపాలిటీ పన్నులను జాప్యం లేకుండా వెంటనే వసూలు చేసేలా తీసుకోవాలని ఆయన అన్నారు. మున్సిపాలిటీ పరిధిలోని రోడ్ల విస్తరణ పనులలో జాప్యం లేకుండా పనులు పూర్తి చేయాలని రోడ్ల విస్తరణలో భాగంగా ఏవైనా సమస్యలు ఉన్నట్లయితే వెంటనే తమ దృష్టికి తీసుకురావాలని ఆయన అన్నారు. మున్సిపాలీటీలోని ఆయా వార్డులలో పారిశుద్య పనులను తనిఖీ చేయాలని తడి చెత్త, పొడి చెత్త సేకరించి సెగ్రిగేషన్ షెడ్‌కు తరలించి, పరిసరాలను పరిశుభ్రంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని ఆయన తెలిపారు. హరితహారంలో భాగంగా లక్ష్యానికి అనుగుణంగా నర్సరీల్లో మొక్కలు నాటాలని ఆయన తెలిపారు. మున్సిపాలిటీ అభివృద్ధికి ప్రతి ఒక్కరు కృసి చేయాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ జాన్‌కృపాకర్, మేనేజర్, ఏఈ లు, టీపీఎస్ లు, మున్సిపల్ అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## గణతంత్ర దినోత్సవ వేడుకలకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలి : అదనపు కలెక్టర్

**వనపర్తి ప్రతినిధి, జనవరి 20 ప్రభాతవార్త:** ఈనెల 26వ తేదీన నిర్వహించే భారత గణతంత్ర దినోత్సవ వేడుకలకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని జిల్లా అదనపు కలెక్టర్ డి.వేణుగోపాల్ సంబంధిత అధికారులకు ఆదేశించారు. శుక్రవార ప్రజావాణి సమావేశ మందిరంలో గణతంత్ర దినోత్సవ వేడుకలపై ఆయన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆర్డీఓ పర్యవేక్షణలో నిర్వహించే వేడుకలలో ఆర్ అండ్ బీ అధికారులు డయాస్, బరికేడ్స్, మైక్ సిస్టం చేయాలని, మున్సిపల్ అధికారులు శానిటేషన్ పనులు చేపట్టాలని. విద్యుత్ అధికారులు నిరంతరం విద్యుత్ సదుపాయం ఏర్పాటు చేయాలని అన్నారు. హర్టికల్చర్ శాఖ పూలు, పోడియం ఏర్పాటు చేయాలని, సివిల్ సప్లై శాఖ స్వీట్స్, స్నాక్స్ వంటి ఏర్పాట్లు చేయాలని, డీఈఓ సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించాలని ఆయన సూచించారు. అభివృద్ధి కార్యక్రమాలపై 12 వరకు స్టాల్స్ ఏర్పాటు చేయాలని అన్నారు. గణతంత్ర దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు పకడ్బందీగా నిర్వహించాలని ఆయన తెలిపారు. ఈ సమావేశంలో ఆర్డీఓ పద్మావతి, డీఎస్పీ ఆనంద్ రెడ్డి, జిల్లా అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## కంటి వెలుగు కేంద్రాన్ని పరిశీలించిన ఎమ్మెల్యే

**కోయిల్‌కొండ,జనవరి20 ప్రభాతవార్త:** మండల కేంద్రమైన కోయిల్‌కొండలోని ప్రభుత్వ ఆసుపత్రిలో నిర్వహిస్తున్న కంటివెలుగు కేంద్రాన్ని శుక్రవారం నారాయణపేట ఎమ్మెల్యే ఎస్.రాజేందర్‌రెడ్డి పరిశీలించారు. కంటివెలుగు కార్యక్రమానికి సంబంధించిన సామాగ్రిని పరిశీలించి కంటిచూపు మందగించిన వారికి నాణ్యమైన అద్దాలను పంపిణీ చేయాలని వైద్యారోగ్య శాఖ అధికారులను ఎమ్మెల్యే ఆదేశించారు. కార్యక్రమంలో ఎమ్మెల్యే సోదరుడు నారాయణపేట నియోజకవర్గం టిఆర్‌ఎస్ పార్టీ సమన్వయకర్త ఎస్. రవిందర్‌రెడ్డి, జడ్పీటిసి విజయభాస్కర్‌రెడ్డి,ఎంపిపి శశికళ, మండల బిఆర్‌ఎస్ పార్టీ అధ్యక్షుడు బి. కృష్ణ, వైస్ ఎంపిపి బి.కృష్ణ, మండల రైతు సమన్వయకర్త మల్లయ్య యాదవ్, జిల్లా రైతు సమన్వయ కమిటి సభ్యుడు శ్రీనివాస్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## బహుమతులను ప్రదానం చేసిన ఎస్సై

**కోయిల్‌కొండ,జనవరి 20 ప్రభాతవార్త:** మండల కేంద్రమైన కోయిల్ కొండలోని గురుకుల పాఠశాల విద్యార్థులకు ఎస్సై శ్రీనయ్య శుక్రవారం ప్రథమ, ద్వితీయ బహుమతులను ప్రదానం చేశారు. స్వామి వివేకానంద జయంతి సందర్భంగా యూత్ డే కార్యక్రమంలో భాగంగా రన్నింగ్ రేసు పోటీలలో పాల్గొని తమ సత్తాచాటి గెలుపొందిన విద్యార్థులకు ఎస్సై శ్రీనయ్య తన చేతుల మీదుగా బహుమతులను ప్రదానం చేశారు. కార్యక్రమానికి గ్రామ సర్పంచ్ బి. కృష్ణ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ క్రీడా రంగంలో విద్యార్థులు తమ ప్రతిభను చాటుతూ ముందుకు సాగాలన్నారు. రన్నింగ్ రేసులలో గెలుపొందిన విద్యార్థులను సర్పంచ్ కృష్ణ అభినందించారు. కార్యక్రమంలో వార్డు సభ్యులు ఆంజనేయులు, శ్యాంసుందర్, గుమ్మడి శ్రీనివాసులు, పాఠశాల ప్రిన్సిపల్ సుభాష్ చంద్ర బోస్, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## పట్టుబడ్డ అక్రమ ఇసుక టిప్పర్‌లకు 50 వేల జరిమానా

**కోయిల్‌కొండ,జనవరి 20 ప్రభాతవార్త:** మండలంలోని సూరారం వాగునుంచి గురువారం జిల్లా కేంద్రానికి అక్రమంగా ఇసుకను తరలిస్తున్న ఏడు టిప్పర్లను మండల తహసిల్దార్ ప్రేమ్‌రాజ్ పట్టుకుని మండల తహసిల్దార్ కార్యాలయానికి చేర్చారు. పట్టుబడ్డ అక్రమ ఇసుక టిప్పర్లకు ఒక్కో టిప్పర్‌కు రూ. 50 వేలు జరిమానా విధిస్తున్నట్లు తహసిల్దార్ ప్రేమ్‌రాజ్ మాట్లాడుతూ మండలం నుంచి అక్రమంగా ఇసుక తరలిస్తే చట్టపరమైన చర్యలు తీసుకుని కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు.అనుమతులు ఉన్న టిప్పర్లు మాత్రమే ప్రభుత్వ నిబంధనల మేరకు ఇసుక రవాణా చేయాలని ఆయన సూచించారు. ఇకమీదట ఎవరైనా అక్రమ ఇసుక తరలిస్తే కఠిన చర్యలు తప్పవన్నారు.

## బడుగుల పక్షానే కాంగ్రెస్ పోరాటం

- టిపిసిసి ప్రధాన కార్యదర్శి ప్రదీప్‌గౌడ్

**బిజినేపల్లి, జనవరి 20 ప్రభాతవార్త:** 135 ఏళ్ల చరిత్ర ఉన్న కాంగ్రెస్ పార్టీ దేశ వ్యాప్తంగా బడుగుల పక్షాన పోరాటం చేస్తుందని టిపిసిసి ప్రధాన కార్యదర్శి ప్రదీప్‌గౌడ్ అన్నారు. మండల కేంద్రంలో శుక్రవారం నిర్వహించిన విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ మార్కండేయ రిజర్వాయర్ స్థల పరిశీలనకు వెళ్లిన కాంగ్రెస్‌పార్టీ సీనియర్ నాయకుడు, మాజీ మంత్రి నాగం జనార్ధన్‌రెడ్డి దళితులపై టిఆర్‌ఎస్ గుండాల దాడికి నిరసనగా చేపట్టిన దళిత గిరిజన ఆత్మగౌరవ సభను విజయవంతం చేయాలని కోరారు.రాష్ట్రంలో దౌర్జన్య పాలన,అవినీతి దోపిడి సాగుతుందని ఆరోపించారు. ప్రజాస్వామ్య బద్దంగా ప్రతిపక్షపార్టీ హోదాలో ప్రాజెక్టును త్వరగా పూర్తి చేయాలని స్థల పరిశీలనకు వెళ్తే టిఆర్‌ఎస్ పార్టీకి చెందిన కొందరు నాయకులు దళిత గిరిజన కాంగ్రెస్ నాయకులపై తీవ్రంగా దాడి చేసి గాయపరచడం ప్రజాస్వామ్యానికి గొడ్డలిపెట్టని ఆవేదన వ్యక్తం చేశారు. దాడికి పాల్పడిన వ్యక్తులపై స్థానిక పోలీసులు అటెంప్ట్ మర్డర్, ఎస్సీ, ఎస్టీ, అట్రాసిటి కేసులు పెట్టకుండా తాత్సారం చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈనెల 22 న మండల కేంద్రంలో నిర్వహించే దళిత గిరిజన సభకు ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కూచుకుళ్ల సుహాసన్‌రెడ్డి, జిల్లా యూత్ ఉపాధ్యక్షుడు కొడిదల రాము, బిజినేపల్లి ఉపసర్పంచ్ మిద్దె రాములు, వెలుగొండ పులిదండ నగేష్, వెంకటేష్‌గౌడ్, వార్డుమెంబర్ పాషా, వాల్యానాయక్, సంజీవులు, రాజవర్ధన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# కంటి వెలుగును యజ్ఞంలా కొనసాగించాలి

- గద్వాల జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి

**ఇటిక్యాల,జనవరి 20 ప్రభాతవార్త:** తెలంగాణ ప్రభుత్వం ప్రవేశపెట్టిన రెండవ విడత కంటి వెలుగు కార్యక్రమాన్ని అన్ని శాఖల ఆధ్వర్యంలో ఒక యజ్ఞంలా చేపట్టి గ్రామాలలో 18 ఏళ్లు పైబడిన వారం దరికి కంటి పరీక్షలు నిర్వహించాలని అవసరమైన వారికి కళ్లద్దాలు పంపిణీ చేయాలని కంటి అద్దాల వివరాలను డాటా ఎంట్రీ ఆపరేటర్లు జాగ్రత్తగా ట్యాబ్‌లో నమోదు చేయాలని రోజు వారిగా ఎక్కువ మంది హాజరయ్యేలా చూడాలని అధికారులను జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి ఆదేశించారు. శుక్ర వారం మండల పరిధిలోని ఇటిక్యాల, వల్లూరు గ్రామాలలో కొనసాగుతున్న రెండవ విడత కంటి వెలుగు కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి పరిశీలించారు. అంతకు ముందే కొండేరు గ్రామంలో కొనసాగుతున్న మన ఊరు, మనబడి పనులను జిల్లా కలెక్టర్ పరిశీలించారు. ఈ సంద ర్భంగా కొండేరు గ్రామంలోని అంగన్‌వాడి కేంద్రాన్ని పరిశీలించి చిన్నారుల చదువుపై అంగన్‌వాడి టీచర్‌ను అడిగి తెలుసుకుని అక్కడే ఉన్న వంట గదులను పరిశీలించారు. అదే విధంగా బాలికల, బాలుర మరుగుదొడ్లు, మూత్రశాలలు కొత్తగా నిర్మాణం చేపడుతున్న వాటిని పరిశీలించి పాత మరుగుదొడ్లకు కొత్తగా తలుపులు ఏర్పాటు చేయాలని పాఠశాల ఆవరణలో ఉన్న డ్వాక్రా భవనాన్ని పరిశీ లించి అంగన్‌వాడి భవనం తరహాలోనే ఆహ్లాదకరంగా ఉండేలా రంగులు వేయాలని ఇప్పటికే



కంటి వెలుగు కార్యక్రమాన్ని పరిశీలిస్తున్న జిల్లా కలెక్టర్

ఏర్పా టు చేసిన వంటగదికి వెలుతురు ఉండేలా మరమ్మతు పనులు చేపట్టాలని పంచాయతీరాజ్ డిఈ సలాంను ఆదేశించారు. అలాగే పాఠశాలలో విద్యార్థులకు మౌలిక వసతులు పూర్తి స్థాయిలో కల్పించాలని, పెండింగ్ పనులను త్వరగా పూర్తిచేసి విద్యార్థులకు అన్నిరకాల వసతులు కల్పించాలని ఆదేశించారు. అంతేకాక మండల కేంద్రానికి వచ్చే రహదారిలో ప్లాంటేషన్ మొక్కలు సక్రమంగా లేవని చిన్నవిగాఉన్నాయని పెద్ద మొక్కలు ఉండేలా ఏర్పాటు చేయాలని ఎంపిడిఒ రాఘవను ఆదేశించారు. కేంద్రంలో గ్రామ పంచాయతీకి వెళ్లే దారి ఇరుకుగా ఉండడంతో ఇళ్ల ముందు అక్రమంగా ఉన్న వాట`ని తొలగించాలని గ్రామంలో పాతఇండ్లు పడిపోయి నిరుపయోగంగా ఉన్న వాటిని తొలగించాలని పంచాయతీ కార్యదర్శిని ఆదేశించారు. ఇదేసందర్భంగా వల్లూరు గ్రామంలోని పంచాయతీలో పని చేస్తున్న పారిశుద్ధ్య కార్మికుడికి సక్రమంగా వేతనం అందించడం లేదని కలెక్టర్ దృష్టికి పారిశుద్ధ్య కార్మికుడు, అలాగే మరికొంతమంది ప్రజలు వృద్ధాప్య, వితంతు పింఛన్లు అందడం లేదని మంజూరైన వాటిని తొలగించారని అర్హులైన వారికి కూడా పింఛన్లు రావడం లేదని ప్రజలు కలెక్టర్ దృష్టికి తెచ్చారు. మరికొందరు రేషన్ కార్డులు లేవని కలెక్టర్‌ను కోరగా సంబంధిత రెవెన్యూ, ఎంపిడిఒను ఆదేశించారు. అలాగే గ్రామంలో తలారి వంతు తొలగించారని పది రూపాయల వేతనం నుండి తలారి వంతుగా పని చేశామని కుటుంబాలకు అవకాశం కల్పించాలని కలెక్టర్‌దృష్టికి తెచ్చారు.కార్యక్రమంలో జిల్లా ఇంచార్జి వైద్యాధికారి డా. శశికళ, ప్రోగ్రాం అధికారి డా. స్రవంతి, తహసిల్దార్ సుబ్రహ్మణ్యం,ఎంపిడిఒ రాఘవ, ఎంఈఓ రాజు, డా.సందీప్‌నాయక్, ఏఈ పాండురంగారావు, సీనియర్ అసిస్టెంట్ అజిత్‌కుమార్,ఆర్ఐ సుదర్శన్‌రెడ్డి, సర్పంచ్‌లు వీరన్న, సరోజమ్మ, ఏసన్న,పంచాయతీ కార్యదర్శులు భాష,నాగరాజు, దిలీప్‌కుమార్‌రెడ్డి, ప్రధానోపాధ్యాయులు సువార్తమ్మ, ఉదయ్ కిరణ్, కంటి వెలుగు డాక్టర్లు, ఆప్తాలమిస్ట్ టెక్నిషియన్లు, డాటా ఎంట్రీ ఆపరేటర్లు, హెల్త్ సూపర్‌వైజర్లు, ఎఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు, అంగన్‌వాడి టీచర్లు పాల్గొన్నారు.

# కంటి వెలుగు ద్వారా నాణ్యమైన సేవలు

### కంటి వెలుగు పట్ల సంతృప్తి వ్యక్తం చేస్తున్న ప్రజలు : మహబూబ్‌నగర్ జిల్లా కలెక్టర్ ఎస్.వెంకట్రావు

**మహబూబ్‌నగర్ బ్యూరో,జనవరి 20 ప్రభాతవార్త:** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కంటి వెలుగు కార్యక్రమం పట్ల ప్రజలు సంతృప్తి వ్యక్తం చేస్తున్నారని జిల్లా కలెక్టర్ ఎస్. వెంకట్రావు అన్నారు. ముఖ్యంగా కంటి వెలుగు కింద ప్రభుత్వం పంపిణీ చేస్తున్న రీడింగ్ కళ్లద్దాలుచాలా బాగున్నాయని, నాణ్యతతో కూడుకున్నాయని, మంచి డిజైన్‌తో అందంగా కూడా ఉన్నాయని అంటున్నారని తెలిపారు. శుక్రవారం జిల్లా కలెక్టర్ మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలోని రామయ్యబౌలి పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఏర్పాటు చేసిన కంటి వెలుగు వైద్య శిబిరాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఈ సందర్భంగా కంటివెలుగు వైద్య శిబిరానికి వచ్చిన పలువురితో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ వైద్య శిబిరంలో కంటి పరీక్షలకోసం వచ్చేవారి కోసం చేసిన ఏర్పాట్లు ఎలా ఉన్నాయని, ఏవైనా ఇబ్బందులు ఉన్నాయా అనిఅడిగి తెలుసుకున్నారు. అంతేకాక ప్రభుత్వం సరఫరా చేసిన కళ్లద్దాలు ఎలా ఉన్నాయని అడగగా చాలా బాగున్నాయని, ప్రైవేట్ క్లినిక్‌లలో ఇచ్చిన మాదిరిగా కంటి అద్దాలు ఉన్నాయని, వీటితో పాటు, వైద్య శిబిరాలలో వైద్యులు కంటి పరీక్షలు బాగా చేయడమే కాకుండా, త్వరగా పరీక్షలు పూర్తయ్యేలా చేస్తున్నారని, ఆటో రిఫ్రాక్టర్ వంటి యంత్రాల ద్వారా దృష్టి లోపాన్ని పరీక్షించడంతో పాటు అక్కడికక్కడే లెన్స్ ద్వారా కూడాపరీక్షలు చేసి ఎవరికి ఎలాంటి అద్దాలు కావాలో ఇవ్వడం, ప్రిస్క్రిప్షన్ చేయడం చాలా బాగుందని అభిప్రాయం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మహ్మద్ జుబేరునల్ (23) యువకునితో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఏమైనా ఇబ్బంది ఉందా అని అడగగా కొద్దిగా కంటిచూపు సమస్య ఉన్నందువల్ల కంటి వైద్య శిబిరానికి రావడం జరిగిందని ఆ యువకుడు జిల్లా



కంటి అద్దాలు పంపిణీ చేస్తున్న కలెక్టర్

కలెక్టర్‌కు బదులిచ్చాడు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కొందరికి కంటి అద్దాలను పంపిణీ చేశారు. అనంతరం కలెక్టర్ రిజిస్ట్రేషన్, ఆటో రిఫ్రాక్టర్ మిషన్ ద్వారా కంటి పరీక్షల నిర్వహణ, లెన్స్ ద్వారా కంటి పరీక్షల నిర్వహణ, రీడింగ్ చార్టులు, క్యూలైన్లు, మందులు, ప్రిస్క్రిప్షన్ విభాగాల టేబుళ్ల వద్దకు వెళ్లి కలెక్టర్ వైద్యులు, సిబ్బంది ద్వారా వివరాలను అడిగి తెలుసుకున్నారు. కంటి వైద్య శిబిరానికి ప్రజల నుండి ఎలాంటి స్పందన ఉందని, ఎంత మంది వస్తున్నారని అడిగి తెలుసుకోగా కంటి వెలుగు ప్రాజెక్టు ఆఫీసర్ వినోద్‌రెడ్డి జిల్లా కలెక్టర్‌తో మాట్లాడుతూ ఆటో రిఫ్రాక్టర్ మిషన్‌తో పాటు, లెన్స్‌ద్వారాకూడా పరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి అద్దాలు ఇవ్వడం, అదేవిధంగా రీడింగ్ అద్దాల అవసరమైన వారికి తక్షణమే ఇస్తున్నట్లు తెలిపారు. కాగా రామయ్యబౌలి,పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో కంటి వెలుగు వైద్య శిబిరానికి మంచి ఏర్పాట్లు చేయడం పట్ల స్థానిక కౌన్సిలర్ అబ్దుల్ రసీదును జిల్లా కలెక్టర్ అభినందించారు.

# వైభవంగా శ్రీజమ్ములమ్మ అమ్మవారి బహ్మోత్సవాలు నిర్వహించాలి

- గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్‌రెడ్డి

**గద్వాల టౌన్,జనవరి 20 ప్రభాతవార్త:** గద్వాల జిల్లా కేంద్రంలోని శ్రీశ్రీశ్రీ జమ్ములమ్మ అమ్మవారి దేవస్థానం ప్రధాన రోడ్డు నిర్మాణ పనులను రూ.50 లక్షల వ్యయంతో ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్‌రెడ్డి చేతుల మీదుగా భూమిపూజ చేసి పనులను ప్రారంభించడం జరిగింది. ముందుగా ఆలయ కమిటి ఛైర్మన్, వేద బ్రాహ్మణులు ఎమ్మెల్యేకు, ఛైర్మన్‌కు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. నడిగడ్డ ఇలవేల్పు అయిన శ్రీ జమ్ములమ్మ అమ్మవారిని ఎమ్మెల్యే, ఛైర్మన్ దర్శించుకుని అమ్మవారి ఆశీస్సులను పొందడం జరిగింది. ఎమ్మెల్యే మాట్లాడుతూ నడిగడ్డ ప్రజల ఇలవేల్పు అయిన శ్రీ జమ్ములమ్మ అమ్మవారి దేవస్థానంలో త్వరలో జరగబోయే బ్రహ్మోత్సవాలు, జాతర ప్రతి సంవత్సరం లాగానే ఈ సంవత్సరం కూడా అంగరంగ వైభవంగా నిర్వహించాలని ఆలయ కమిటి అధికారులను ఆదేశించారు. భక్తులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా వివిధ రాష్ట్రాల నుండి వచ్చే భక్తులకు అన్ని సౌకర్యాలను కల్పించాలని సూచించారు. అమ్మవారికి మొక్కులను చెల్లించడానికి వచ్చే సందర్భంగా వారికి అన్ని రకాల సదుపాయాలు సౌకర్యాలు కల్పించి వారు అమ్మవారిని సంతోషంగా దర్శించుకుని వారి ప్రాంతాలకు క్షేమంగా చేరుకునే విధంగా అన్ని చర్యలు తీసుకోవాలన్నారు. అదేవిధంగా అష్టాదశ విగ్రహ ప్రతిష్ట కూడా త్వరలోనే చేసేవిధంగా కృషి చేయాలని సూచించారు. జమ్ములమ్మ ఆలయ అభివృద్ధి కొరకు తెలంగాణ రాష్ట్రప్రభుత్వం సీఎం కెసిఆర్



సిసి రోడ్డు నిర్మాణానికి భూమిపూజ చేస్తున్న ఎమ్మెల్యే

నాయకత్వంలో సహకారంతో భవిష్యత్తులో మరింత అభివృద్ధి చెందేవిధంగా నావంతు కృషి చేస్తానని అదేవిధంగా నావంతు సహాయ సహకారాలు ఎల్లప్పుడు ఉంటాయని తెలిపారు. కార్యక్రమంలో మున్సిపల్ ఛైర్మన్ బిఎస్ కేశవ్, వైస్ ఛైర్మన్ బాబర్, ఆలయ కమిటి ఛైర్మన్ సతీష్, కౌన్సిలర్లు నాగిరెడ్డి, నరహరి, శ్రీనివాసులు,కృష్ణ,నరహరిగౌడ్, మహేష్, గద్వాల టౌన్ పార్టీ ప్రధాన కార్యదర్శి సాయిశ్యామ్‌రెడ్డి,ఆలయ కమిటి డైరెక్టర్లు జానకి రాములు, శంకర్,సుందర్‌రాజు, బిఆర్‌ఎస్‌పార్టీ నాయకులు నాగులయాదవ్,భగీరథ, వంశి,రిజ్వాన్, సీతారాములు, శ్రీరాములు, ఓంప్రకాష్, రాముడు, ఈఓ కవిత, మున్సిపల్ కమిష నర్, సిబ్బంది,నాయకులు, కార్యకర్తలు,యూత్ సభ్యులు పాల్గొన్నారు.

# తెలంగాణ రాష్ట్రానికి గ్రామాలు గొట్టుకొమ్మలు

**మల్దకల్,జనవరి 20 ప్రభాతవార్త:** బిజ్వారం గ్రామంలో పి. లక్ష్మన్న గ్రామ సర్పంచ్ ఆధ్వర్యలో శుక్రవారం నిర్వహించిన గ్రామ సభ కార్యక్రమానికి రాజేష్ పంచాయతీ కార్యదర్శి అధ్యక్షతన జరిగిన సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన మల్దకల్ మండల ఎంపిపి వై.రాజారెడ్డి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు సారథ్యంలో గద్వాల ఎమ్మెల్యే కృష్ణ మోహన్‌రెడ్డి సహకారంతో బిజ్వారం గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేయడం జరుగుతుందని అన్నారు. అదేవిధంగా గ్రామంలో ఎమ్మెల్యే సహకారంతో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు రూ.74 లక్షలతో ప్రత్యేక తరగతి గదులకుగాను నిధులు మంజూరు చేయడం జరిగిందని త్వరలోనే పనులు చేపట్టడం జరుగుతుందని తెలిపారు. అదేవిధంగా ఎస్సీ కాలనీలో ప్రాథమిక పాఠశాలకు కంపౌండ్ వాల్ అవసర నిమిత్తమై నాలుగున్నర లక్షలు మంజూరు చేయడం జరిగిందని అన్నారు. అదేవిధంగా గ్రామంలో అన్ని కులమతాలకతీతంగా భిన్నత్వంలో ఏకత్వం చాటుతూ ఎమ్మెల్యే కృష్ణమోహన్‌రెడ్డి సహకారంతో కమ్యూనిటీ హాల్‌ను నిర్మిస్తూ గ్రామ ప్రజలకు అందుబాటులోకి తేవడం నా వంతుగా కృషి చేస్తానన్నారు. కమ్యూనిటీ హాళ్లకు సంబంధించి నిధులు కూడా మంజూరు చేయించడం జరిగిందని అన్నారు. కమ్యూనిటీ హాల్ నిర్మించుకోవడం వల్ల పేద, ధనిక తేడా లేకుండా గ్రామంలో అందరు పెళ్లిళ్లకు కానీ ఎలాంటి శుభకార్యాలు జరిగిన అందరికి అన్ని విధాలా ఉపయోగపడతాయని అన్నారు. గ్రామంలో ప్రతి డిపార్టుమెంట్ వాళ్లు గ్రామప్రజలకు అందుబాటులో ఉండి గ్రామ



మాట్లాడుతున్న ఎంపిపి రాజారెడ్డి

ప్రజలకు మరింత ప్రభుత్వ సేవలు అందించాలని కోరారు. గ్రామంలో ముస్లిం సోదరులకు షాదీఖానా అవసరం నిమిత్తం ముస్లింసోదరుల విజ్ఞప్తి మేరకు వెంటనే స్థలం చూపించి నిర్మాణం చేపట్టేందుకు నిధులు మంజూరు చేయించి ముందుకు రావడంతో ముస్లిం సోదరులుహర్షధ్వనులతో పెద్ద ఎత్తున ఎమ్మెల్యే కృష్ణ మోహ్‌రెడ్డికి మండల ఎంపిపి వై.రాజారెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ముస్లిం సోదరులు మాట్లాడుతూ చాలా రోజుల నుండి శుభకార్యాలు జరుపుకోవడానికి ఇబ్బందులు ఉన్న సమయంలో మా సమస్యను గుర్తించి అతి తక్కువ సమయంలోనే నెరవేర్చేందుకు ముందుకు రావడంతో ఆనందంగా ఉందని అన్నారు.గ్రామ సభలో గ్రామస్తులు పలు సమస్యలను సభాదృష్టికి తీసుకువచ్చారు. ప్రధానంగా గ్రామంలో నూతనంగా ఏర్పాటు చేసిన వైకుంఠధామానికి సంబంధించిన పనులు పూర్తి కావడంతో తొందరలోనే స్మశాన వాటికను ప్రారంభించాలని కోరడంతో సమస్యను విన్న ఎంపిపి రాజారెడ్డి, గ్రామ సర్పంచ్ లక్ష్మన్న వెంటనే స్పందిస్తూ త్వరలోనే స్మశాన వాటికను ప్రారంభించి అందరికి అందుబాటులోకి తీసుకువస్తామని తెలియజేశారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ పి.లక్ష్మన్న, ఉపసర్పంచ్ సోమేశ్వర్‌రెడ్డి, గ్రామరైతు సమన్వయ సమితి అధ్యక్షుడు రంగన్న, సింగిల్‌విండో డైరెక్టర్ రాజేష్, పంచాయతీ కార్యదర్శి శేఖరమ్మ,ఎఎన్ఎం,వార్డుమెంబర్లు, ఆయా పాఠశాలల ఉపాధ్యాయులు,అంగన్‌వాడి కార్యకర్తలు,ఆశా వర్కర్లు, విద్యుత్‌శాఖ సిబ్బంది, మాజీ కోఆప్షన్ సభ్యుడు అహ్మద్, వెంకటేష్, మాజీ ఉపసర్పంచ్, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.



పాల్గొన్న ఎఎన్ఎంలు,ఆశా వర్కర్లు, గ్రామస్తులు

## నివాళులర్పించిన అలంపూర్ ఎమ్మెల్యే

**ఇటిక్యాల,జనవరి 20 ప్రభాతవార్త:** మండల పరిధిలోని వల్లూరు గ్రామానికి చెందిన బీసన్న అకాల మరణం చెందారు. విషయం తెలుసుకున్న అలంపూర్ ఎమ్మెల్యే అబ్రహం శుక్రవారం వారి ఇంటికి వెళ్లి వారి భౌతికకాయాన్ని సందర్శించి పూలమాల వేసి నివాళులర్పించి వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. బాధిత కుటుంబాన్ని ఆదుకుంటామని భరోసా ఇచ్చారు. ఎమ్మెల్యే వెంట సింగిల్ విండో వైస్ ఛైర్మన్ శ్రీనివాస్‌రెడ్డి, నాయకులు ధర్మరెడ్డి, వేణుగోపాల్ నాయకుడు, గ్రామస్తులు ఉన్నారు.

## దళిత గిరిజన ఆత్మగౌరవ సభ ఏర్పాట్ల పరిశీలన

**దేవరకద్ర,జనవరి 20 ప్రభాతవార్త:** దళిత గిరిజన ఆత్మగౌరవ సభ ఏర్పాట్లను శుక్రవారం దేవరకద్ర నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు, టిపిసిసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కాటం ప్రదీప్ కుమార్ గౌడ్ పరిశీలించారు. తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఈనెల 22న నాగర్‌కర్నూల్ జిల్లా బిజినేపల్లిలో ఈ ఆత్మగౌరవ సభ ఏర్పాటు చేస్తున్నారు. ఈ సందర్భంగా ఆ ప్రాంత నాయకులతో కలిసి చేపట్టబోయే ఏర్పాట్లను ప్రదీప్‌కుమార్‌గౌడ్ పరిశీలించారు. కార్యక్రమంలో కాంగ్రెస్‌పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## మృతుని కుటుంబానికి ఆర్థిక సాయం

**గండీడ్,జనవరి 20 ప్రభాతవార్త:** గండీడ్ మండలం, మన్సూర్‌పల్లి తండాలో అనారోగ్యంతో చనిపోయిన బద్రనాయక్ చిత్రపటానికి మాజీ ఎమ్మెల్యే టిఆర్ఆర్ తనయుడు రితిక్‌రెడ్డి నివాళులర్పించారు. అనంతరం మృతుడి కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేశారు. ఆయన వెంట సర్పంచ్ అశోక్‌రెడ్డి, యువ నాయకులు జగన్, రామకృష్ణరెడ్డి, నాగవర్ధన్, సాయిరెడ్డి, టిక్యానాయక్ తదితరులు పాల్గొన్నారు.

## కంటి వెలుగు అద్భుత కార్యక్రమం

**మహబూబ్‌నగర్ బ్యూరో,జనవరి 20 ప్రభాతవార్త:** కంటి వెలుగు అద్భుత కార్యక్రమమని జిల్లా పరిషత్ ఛైర్‌పర్సన్ స్వర్ణసుధాకర్‌రెడ్డి అన్నారు. జిల్లా పరిషత్‌లో తన చాంబర్‌లో శుక్రవారం నాల్గవ స్థాయి సంఘ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి అధ్యక్షత వహించి సమీక్షించారు.ఈ సందర్భంగా ఆమెమాట్లాడుతూ జిల్లాలో45 కేంద్రాలలో ఏడు లక్షల మందికి కంటి పరీక్షలు నిర్వహించి కంటి అద్దాలు ఇవ్వనున్నట్లు తెలిపారు. డైట్ కళాశాలలో అడ్మిషన్ల ప్రక్రియ ఆలస్యం కావడంతో ఈ పాస్ రాణి డైట్ స్టూడెంట్లకు ప్రైవేట్ హాస్టల్లో నెలకు మూడు వేలు కట్టడానికి ఇబ్బందిగా ఉందని తెలిసి జడ్పీ ఛైర్ పర్సన్ వెల్ఫేర్ డిపార్టుమెంట్ డికికి ఫోన్ ద్వారా 15 మందికి ఈ పాస్ వచ్చే వరకు అకామిడేషన్ కల్పించాలని ఆదేశించారు. కెసిఆర్ కిట్టు ద్వారా ప్రభుత్వ ఆసుపత్రిలో డెలివరీలు పెరిగాయన్నారు. కార్యక్రమానికి కోఆప్షన్ మెంబర్ అన్వర్ సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

## కంటి వెలుగు ప్రారంభం

**కొత్తకోట,జనవరి 20 ప్రభాతవార్త:**తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న రెండవ విడత కంటి వెలుగు కార్యక్రమాన్ని శుక్రవారం జడ్పీవైస్ చైర్మెన్ వామన్ గౌడ్, ఎంపీపీ గుంత మౌనిక ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పేదలకు కంటి పరీక్షలు లేకుండా ఇబ్బందులకు గురవుతారనే ఉద్దేశంతో ముఖ్యమంత్రి కేసీఆర్ ఈ పథకాన్ని ప్రవేశపెట్టారన్నారు. గ్రామాల్లో ఉండే ప్రజాప్రతినిధులు ప్రజలకు అవగాహన కల్పించి కంటి పరీక్షలు చేయించుకునే విధంగా చూడాలని ఆయన కోరారు. అందత్వ నివారణ కోసం ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో సీడీసీ చైర్మెన్ చెన్న కేశవ రెడ్డి, ఉమ్మడి జిల్లాఅధికార ప్రతినిధి ప్రశాంత్,సర్పంచ్ వెంకట`రాంరెడ్డి, ఎంపీటీసీ శశిరెడ్డి. వైద్యాధికారి జయంతి, రాందాస్, తిరుపతయ్య తదితరులు పాల్గొన్నారు.

## రాబోయే ఎన్నికల్లో వనపర్తి నుండి పోటీ చేస్తా..

**వనపర్తి టౌన్,జనవరి 20 ప్రభాతవార్త:** రాబోయే ఎన్నికల్లో వనపర్తి నుండి పోటీ చేస్తానని రాష్ట్ర యువజన కాంగ్రెస్ అధ్యక్షులు శివసేనా రెడ్డి అన్నారు. ఈనెల 22న జరగబోయే దళిత గిరిజన ఆత్మగౌరవ సభను ఉద్దేశించి విలేకరుల సమావేశంలో మాట్లాడిన ఆయన నాగర్‌కర్నూల్ నియోజకవర్గం బిజినపల్లి మండల కేంద్రంలో నిర్వహించతలపెట్టిన దళిత గిరిజన మహాసభను జయప్రదం చేయాలని ఆయన కోరారు. మార్కండయ ప్రాజెక్ట్ పరిశీలన వెళ్లిన గిరిజనుడు వాల్యా నాయక్ దళిత నాయకుడు మిద్దె రాములుపై బీఆర్ఎస్ నేతలు దాడి చేసి హత్యాయత్నానికి ఒడిగట్టడందారుణమని ఆయన మండిపడ్డారు. బీఆర్ఎస్ నాయకులు అధికార బలంతో దౌర్జన్యం చేసి దాడులు చేయడమే కాక వాల్యా నాయక్ గొంతుపై కాలు పెట్టి హత్యాయత్నానికి పాలుపడడం రాష్ట్రంలో దుర్మార్గ పాలనకు పరాకాష్ట అని మండిపడ్డారు. దాడికి పాలుపడ్డ నిందితులపై చట్టపరంగా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అనంతరం వనపర్తి నియోజకవర్గంలో రాబోయే ఎన్నికల్లో పోటీ చేస్తానని హర్షం వ్యక్తం చేశారు. దళితులపై జరుగుతున్న దాడులను నిరసిస్తూ నాగర్‌కర్నూల్‌లో సభను దళిత గిరిజన సభ ఏర్పాటు చేశామన్నారు. ఈ సభకు వేలాదిగా తరలిరావాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ సభకు ముఖ్య అతిథులుగా పీసీసీ అధ్యక్షులు రేవంత్ రెడ్డి తో పాటు కాంగ్రెస్ రాష్ట్ర వ్యవహారాల ఇన్చార్జీ మాణిక్ రావ్ ఠాక్రే, సీఎల్పీ నాయకుడు మల్లు భట్టి విక్రమార్క, ముఖ్య కాంగ్రెస్ నాయకులు హాజరవుతారని ఆయన తెలిపారు. అలాగే వనపర్తి కాంగ్రెస్ లో జరుగుతున్న అంతర్గత గొడవలకు సంబందించి ఎవరు సందేహపడొద్దని వేసిన యువజన కాంగ్రెస్ కమిటీలు చెల్లవన్నారు. తనకు సంబందం లేని కమిటీలు వేసి యూత్ కాంగ్రెస్‌లో చిచ్చు పెట్టొద్దని అన్నారు. ఇకనుండి వనపర్తిలోనే ఉంటానని మొదట చిన్నారెడ్డి కి యూత్ కాంగ్రెస్ కోట మీదనే టికెట్ వచ్చిందని ఆయన తెలిపారు.

## సీఈవోకు ఘన సత్కారం

**కొత్తకోట, జనవరి 20 ప్రభాతవార్త:** వనపర్తి జిల్లాకు నూతనంగా వచ్చిన సీఈఓ శ్రావణ్ కుమార్ ను ఎంపీపీ కార్యాలయంలో ఎంపీపీ గుంత మౌనిక ఘనంగా సత్కరించారు. మండలంలోని నిర్వహిస్తున్న కంటి వెలుగు కార్యక్రమానికి పర్యవేక్షణకు వచ్చిన సీఈఓ ను సత్కరించారు. జిల్లాలో మెరుగైన సేవలందించాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ వైస్ ఎంపీపీ గుంత మల్లేష్, ఎంపీడీఓ శ్రీపాదు, జూనియర్ అసిస్టెంట్ కిరణ్ కుమార్ రెడ్డి, అధికారులు తదితరులు పాల్గొన్నారు.